# వెన్నెల చీకటి

## వాసిరెడ్డి సీతాదేవి

## పూర్తి నవల

"డాడీ!"

జడ్జిమెంటు రాస్తున్న జస్టిస్ కృష్ణారావు చివ్వున తలెత్తి చూశాడు. ఎదురుగా నైట్‌గౌనులో నిల్చుని వున్న కూతురి ముఖంలోకి ఆశ్చర్యంగా చూశాడు.

అమూల్య కళ్ళు ఎర్రగా వున్నాయి. కనురెప్పలు ఉబ్బి ఉన్నాయ్. ముఖంలో అలసట కనిపిస్తోంది. ఎనిమిది గంటలయినా లేపితే గాని లేవని కూతురు ఆరింటికే లేచి తన గదిలో రావడం కృష్ణారావుకు వింత అనిపించింది.

"డాడీ!" అంటూ దొడ్డ జుట్టులోకి ఎడం చెయ్యి పోనిచ్చి మెడ ఓరగా వంచి మళ్ళీ పిల్చింది.

"ఏం తల్లీ! ఏమిటి విశేషం! ఇంత పెద్దనే లేవడం....అదీ యెవరూ లేవకుండానే...నా గదిలోకి రావడం ........ సందేహిస్తూ నిల్చోవడం—చూస్తూంటే...." అమూల్య ముఖంలో పరిశీలనగా చూశాడు.

"అసలు నిద్రపోతేగా డాడీ లేవడానికి."

కృష్ణారావు వింతగా చూశాడు.

"నిద్రపోలేదా? ఏం? ఏమైంది? ఒంట్లో బాగాలేదా?" చివ్వున లేచి వచ్చి అమూల్య నుదురు తాకి "అరే! వెచ్చగా ఉంది. జ్వరం వచ్చిందేమో....ధర్మామీటర్..."

"డాడీ! నా ఆరోగ్యం చాలా బాగుంది."

"నో! నో! నీ ఆరోగ్యం బొత్తిగా బాగా లేదు. లేకపోతే నువ్వేమిటీ రాత్రంతా నిద్ర పోకపోవడం ఏమిటీ?"

"డాడీ! ప్లీజ్! నన్ను చెప్పనివ్వండి!"

"నువ్వేమీ చెప్పనక్కర్లేదు. నీకు ఒంట్లో బాగాలేదు. ఇప్పుడే డాక్టర్‌కు ఫోన్ చేస్తాను."

"డాడీ! నాకు జబ్బులేదు డాడీ! చాలా ఆరోగ్యంగా ఉన్నాను."

"మరి నిద్ర యెందుకు పట్టలేదు."

అమూల్య చెంపలు ఎరుపెక్కాయి. నిద్ర మత్తుగా ఉన్న ఆమె ముఖం రాత్రంతా మంచులో తడిచిన నందివర్ధనపు అరవిచ్చిన మొగ్గలా ఉన్నది.



కృష్ణారావు కూతురి ముఖంలోకి సాలోచనగా చూశాడు. బోనులో నిల్చున్న ముద్దాయికేసి చూసినట్టు చూశాడు. కళ్ళలోకి పరిశీలనగా చూశాడు.

"అర్థం అయింది!" తల పంకిస్తూ అన్నాడు.

"డాడీ! మరి...."

"అర్థం అయిందమ్మా!

"నేను ఇంకా చెప్పలేదు డాడీ!"

"అయినా నేను ఊహించగలను. మీ అమ్మకు కూడా చెప్పలేని విషయాన్ని నాకు చెప్పాలని వచ్చావు గదూ?"

"అవును!" అన్నట్టు తల వూపింది.

"యస్, ప్రొసీడ్!" అన్నాడు కృష్ణారావు.

"డాడీ!"

"నో! సె మిలాడ్!"

"ఓ డాడీ! నేను చాలా సీరియస్‌గా మాట్లాడాలని వచ్చాను."

కృష్ణారావు పకపక నవ్వాడు.

"నువ్వు....నాతో....సీరియస్‌గా మాట్లాడుతావా? ఏమి టబ్బా అది! ఆఁ. చెప్పనా?"

"మీరు చెప్పలేరు!"

"ఇన్‌సల్టింగ్. జస్టిస్ కృష్ణారావు తన కూతురి మనసులోని మాట చెప్పలేక పోవడమా?"

"చెప్పండి!" విసుగ్గా అన్నది.

"నువ్వు నీ ఫ్రెండ్స్‌తో ఏ ఢిల్లీకో ప్రోగ్రాం వేశావు. కలవలుగా! మీ మమ్మీకి ఇష్టం ఉండదని నీకు తెలుసు. అందుకే నా దగ్గరకు వచ్చావు."

"డాడీ!"

"ఎక్కడికి వెళ్తున్నారు? ఆ రమాకాంతుడూ, సుభద్రమ్మా కూడా వస్తున్నారా? వాళ్ళిద్దరూ ఉన్నారంటే మీ మమ్మీ చస్తే ఒప్పుకోదు."

"డాడీ! నేను చెప్పేది వింటారా?" విసుగ్గా కాళ్ళను తపతప బాదుతూ గారాం పోతూ అన్నది.

"మరి ఏమిటి తల్లీ? నీ స్నేహితురాల్ని పార్టీకి పిలుస్తున్నావా? ఇలాంటివి మీ మమ్మీకి ఇష్టం వుండదని నీకూ తెలుసు. అంత సర్దాగా ఉంటే డబ్బిస్తాను—ఏ హోటల్‌కైనా తీసుకెళ్ళు...."

"అబ్బబ్బ, డాడీ! నన్ను చెప్పనిస్తారా?"

"ఓడిపోయాను. ఇక చెప్పు!"

"డాడీ! మరి....మరి....నేను...." తల దించుకొని నేలచూపు చూడ సాగింది.

"ఏమిటో త్వరగా చెప్పమ్మా! నేను జడ్జిమెంట్ రాసుకోవాలి."

"నేను ప్రేమిస్తున్నాను నాన్నా!"

కృష్ణారావు చివ్వున తలెత్తి కూతురి ముఖంలోకి ఓ క్షణం చూశాడు. మరుక్షణం ఫక్కున నవ్వాడు.

తండ్రి నవ్వుతుంటే అమూల్యకు కోపం వచ్చింది. తను ప్రేమించానంటే నవ్వుతాడేం? తనకు ఇంకా ప్రేమించే వయసు రాలేదని డాడీ అభిప్రాయమా? లేక ప్రేమంటే ఏమిటో తనకు తెలియదనా?

అమూల్య ముఖంలోని మార్పును గమనించాడు కృష్ణారావు.

అమూల్య ముఖం గంభీరంగా ఉన్నది.

ఆ ముఖంలో తను ఎరిగిన చిలిపితనం లేదు.

అమూల్య ప్రేమించిందా? ఎవర్ని? అవును! అమూల్యకు ఇప్పుడు పంధొమ్మిది ఏళ్ళు! ఆ విషయం తను ఆలోచించనేలేదు. తను ఇంకా పసిబిడ్డను చూసినట్టే చూస్తున్నాడు. భార్య అమూల్యకి పెళ్ళి చెయ్యాలంటే తను నవ్వేసేవాడు. "ఇప్పుడు ఏం పెళ్ళి?" అనేసేవాడు.

మళ్ళీ అమూల్య ముఖంలోకి చూశాడు.

అమూల్య నేలచూపులు చూస్తున్నది.

"ఎవరు?" పొడిగా ఉంది కృష్ణారావు కంఠం.

అమూల్య పేరు చెప్పడానికి సందేహిస్తున్నట్టు గమనించాడు.

"నా దగ్గర సిగ్గెందుకమ్మా! చెప్పు ఎవరు? ఆ ఐ.జి. గారి అబ్బాయేనా? పేరేమిటి? ఆదిత్య....కదూ? కుర్రాడు బుద్ధిమంతుడే ననుకుంటాను....!"

"డాడీ!"

"ఏమిటమ్మా!"

"ఆదిత్య కాదు."

"మరి?"

అమూల్య వెంటనే సమాధానం ఇవ్వలేదు.

"ఆ లాయర్ రామనాథం కొడుకా? హిప్పీగాడిలా వుంటాడు. ఓ మై గాడ్! అతనైతే మీ మమ్మీ చస్తే ఒప్పుకోదు."

అమూల్య అసహనంగా చూసింది.

"అతనే కదూ?"

"కాదు."

"మరి ఎవరు? సస్పెన్సుతో చంపక చెప్పు!"

"నువ్వు నన్ను చెప్పనిస్తేగా? అన్నీ మీరే ఊహించి మాట్లాడేస్తున్నారు!"

"ఓ! అవును కదూ? సరే! చెప్పు! ఎవరా రాజకుమారుడు?"

"శ్రీధర్!"

"శ్రీధరా? ఎవరు? ఆ పొడుగ్గా ఉంటాడు! నీతో క్లబ్బులో ఆరోజు డ్యాన్సు చేశాడు! ఆ కుర్రాడా? అతను యెవరి అబ్బాయనావు? ఒక్కటీ గుర్తుండదు—కోర్టు విషయాలు తప్ప. పాపం! అందుకే మీ మమ్మీ నెత్తీ నోరూ బాదుకుంటుంది నా మతిమరుపుతనానికి."

"కాదు డాడీ!"



"ఇంకెవరమ్మా? ఈ ముగ్గురు కుర్రాళ్ళతోనే నువ్వు చనువుగా ఉండటం చూశాను. ఇంకెవర్ని చూసినట్టు గుర్తులేదే!" సాలోచనగా కళ్ళజోడు తీసి, తుడిచి మళ్ళీ పెట్టుకున్నాడు!

"శ్రీధర్ డాడీ!"

"అదే! ఎవరని అడుగుతున్నాను."

"పోడాడీ! నీకు మరీ మతిమరుపు!"

"నిజమేనమ్మా! కాని క్లూ చిక్కడంలేదే!" బుర్రమీద అరచేత్తో రుద్దుకుంటూ ఆలోచనలో పడ్డాడు కృష్ణారావు.

"శ్రీధర్ డాడీ! మనింట్లో ఉన్నాడు."

"మనింట్లో ఉన్నాడా?"

"అదే డాడీ! మీ స్నేహితుడి కొడుకు. ఇంటర్వ్యూకోసం రాలేదూ?" అంటూ బోలెడంత సిగ్గుపడిపోయింది అమూల్య.

కృష్ణారావు కూతురి ముఖంలోకి వెర్రిచూపులు చూశాడు.

అంతలోనే పకపక నవ్వాడు.

అమూల్య చివ్వున తలెత్తి చూసింది.

"ప్రేమ అంటే ఏమిటి? 'లవ్ యట్ ఫస్ట్ సైట్' అనుకుంటున్నావా. కుర్రాడు కాస్త ఎర్రగా బుర్రగా కన్పించగానే వయసులో ఉన్న ఆడపిల్లల మనసులో రేకెత్తేది ప్రేమకాదు. అదో రకమైన వ్యామోహం! ఉన్మాదం! ప్రేమంటే కేవలం బాహ్యరూపంమీద కలిగే ఆకర్షణ కాదు తల్లీ."

"డాడీ!" గాయపడిన జంతువులా అరిచింది.

"వయసులో వున్నావ్. వయసులో వున్న ఆడపిల్ల శృతిచేసి పెట్టిన వీణలాంటిది. ఏ కొద్ది స్పర్శకైనా పలుకుతుంది. ప్రతి పలుకూ గానం కాలేదు. అలాగే నీది ప్రేమ కాదు."

"డాడీ! నన్ను మీరు పసిపిల్లలా చూడకండి."

"లేకపోతే యేమిటమ్మా! ఆ కుర్రాడు మనింటికి వచ్చి వారం రోజులు కాలేదు. శరీరాకర్షణ తప్ప అతనిలో ఇంకేం చూసి ప్రేమించావ్?"

"ప్రేమించడం ప్రేమించకపో ం మన చేతిలో వుండదు డాడీ. ముహబ్బత్ హోతీహై ముహబ్బత్‌కీ న జాతీ!"

"స్టాపిట్! పిచ్చి మాటలు మాట్లా కు."

అమూల్య కళ్ళలో నీరు రిగింది. ముఖం కందగడ్డలా యెర్రబడింది.

"నన్ను అర్థం చేసుకో తల్లీ! తను యెక్కడా నువ్వెక్కడా? అతన్ని నువ్వు ప్రేమించడం యేమిటి నువ్వు ఎం. ఏ. చదువుతున్నావ్. అతను బి. ఏ. పాసయాడు...."

"నేను చదువు మానేస్తాను. అ ్పుడు యిద్దరి క్వాలిఫికేషన్ ఒకటే అవుతుందిగా?" మధ్యలోనే అందుకుంది మూల్య.

"అంతేకాదు. అతను ఒక బడిప ంతులు కొడుకు. బ్యాంకులో గుమాస్తా ఉద్యోగం కోసం వచ్చాడు. నా రికమెండే ష‌న్ కోసం వచ్చాడు. వాళ్ళ నాన్న నాకు చిన్ననాటి స్నేహితుడు. అందుకే పాయింట్‌మెంట్ ఆర్డరు తీసుకొని ఒకేసారి వెళ్ళమన్నాను. ఇంట్లో ఆశ్రయ యిచ్చాను. వాడు తిన్న యింటి వాసాలు లెక్కపెడ్తాడనుకోలేదు. రాస్కె !"

"డాడీ! అతన్ని యేమీ అనకు! ని తప్పేమీ లేదు."

"ఇంకా యేం తప్పు చెయ్యాలి? డికెంత ధైర్యం? నా కూతురితోనే ప్రేమ వ్యవహారాలు సాగిస్తాడా?"

"డాడీ! మీరు అనవసరంగా తొం రపడుతున్నారు. శ్రీధర్‌కు యేమీ తెలియదు. నేను ప్రేమిస్తున్నట్టు కూడా లియదు అతనికి. నన్ను చూస్తేనే తప్పించుకు తిరుగుతాడు."

కృష్ణారావుకు కూతుర్ని చూస్తు నవ్వాలో ఏడవాలో తెలియక చూస్తూనే ఉండిపోయాడు.

"చూడు తల్లీ: ఇది జీవితం! సి మా కాదు మనిషి చూడగానే ప్రేమించడానికి! పిచ్చి పిచ్చి ఆలోచనలు మాని వెళ్ళి పడుకో కాసేపు! కళ్ళు చూడు ఎలా కళకళలాడుతున్నాయో!"

"డాడీ! మీకు నేను చెప్పేది వేళా ళంగా తోస్తోన్నట్టుంది. నేను పసి పిల్లను కాదు. ప్రేమ అంటే యేమిటో యనిదాన్ని అసలే కాదు. నేను శ్రీధర్‌ను ప్రేమిస్తున్నాను. శ్రీధర్‌ను చ న క్షణంలోనే నా మనసు అతనిది అయిపోయింది."

"అతనికి తెలియదనుకుంటున్నా వా? ఇలాగే మరో రెండురోజులు ఉండు అతను వెళ్ళిపోతాడు. అతనితోపా అతని ప్రేమను కూడా మర్చిపోతావు."

"డాడీ: నా ప్రేమను గేలి చేస్తున్నా !" బాధపడిపోతూ అన్నది.

"నా మనసు అతనికే యిచ్చాను" ళ్ళి అన్నది తల వంచుకుని.

"నీ మనసు అతనికే అక్కర్లేకపో ...?"

"జీవితాంతం అతన్నే తల్చుకుంట గడుపుతాను...." ఖచ్చితంగా అన్నది.

కృష్ణారావుకు కోపం వచ్చింది. గి చెంపమీద కొట్టాలనిపించింది. తమాయించుకున్నాడు.

కృష్ణారావుకు ముగ్గురు పిల్లలు. డుకు పెద్దవాడు. ఐ.పి.యస్. సెలెక్టవ్ పొంది ముసోరీలో ట్రైనిం అవుతున్నాడు. రెండో బిడ్డ అమూల్య. ఎం. ఏ. చదువుతోంది. ాడో బిడ్డ అవంతి బి. ఏ. ఫస్టు ఇయర్ చదువుతోంది. కృష్ణారావు భార్య శ్రీమంతుల ఇంటినుంచి వచ్చింది. కృష్ణారావు సామాన్య కుటుంబంనుంచి వ నవాడు. అందువల్లనే ఎప్పుడూ ఇంట్లో ఆమెదే పైచేయిగా ఉంటూ ంది. కృష్ణారావు లాయర్‌గా బాగానే ఆర్జించాడు. కాని బీదవాళ్ళ దగ్గిర బ్బు తీసుకోకుండా ఎన్నో కేసులు వాదించాడు.

కృష్ణారావు భార్య సరళకు బీదవాళ్ళు మనుషుల్లా కన్పించరు. అందరూ ఆమెను గర్విష్టి అంటారు. కొడుకూ, చిన్న కూతురూ తల్లి పోలిక. అమూల్య తండ్రి పోలిక. తండ్రికి అమూల్య అంటే యెక్కడలేని అభిమానం. అవంతి స్వభావం కృష్ణారావుకు నచ్చదు. అమూల్యకు అంతస్థుల గర్వం అంటలేదు. తనకు నచ్చిన ఎవరితోనైనా స్నేహంగా ఉంటుంది. అమూల్య స్నేహితురాళ్ళను అవంతి ఎద్దేవ చేస్తూ ఉంటుంది.

"అమూ! నీ కింకా ప్రపంచం తెలియదు. పిచ్చి పిచ్చి ఆలోచనలు మానేయ్!"

"డాడీ! నేను పెళ్ళంటూ చేసుకుంటే అతన్నే చేసుకుంటాను. ఇది నా నిర్ణయం."

"వీల్లేదు."

"ఆజ్ఞాపిస్తున్నారా?"

కృష్ణారావు కూతురి ముఖంలోకి చూశాడు. అమూల్య తను అనుకున్నంత అమాయకురాలు కాదు.

"కాదు. నీ కళ్ళు తెరిపించడానికి ప్రయత్నిస్తున్నాను. అతని అంతస్థుకూ నీ అంతస్థుకూ మధ్య ఉన్న అగాధాన్ని చూడమంటున్నాను. అసంభవాలను సంభవాలుగా ఊహించుకుంటూ మనస్సు పాడు చేసుకోవద్దు అంటున్నాను."

"ఇది అసంభవం ఎలా అవుతుంది?"

"నేను మీ వివాహాన్ని అంగీకరించలేను."

"అయినా నేను అతన్నే వివాహం చేసుకుంటాను."

"అమూల్యా!"

"అవును డాడీ! మీరు కూడా అంతస్థుల గురించి మాట్లాడతారని నేను కలలో కూడా భావించలేదు. మీరు అభ్యుదయభావాలు కలవారు అనుకున్నాను. అలాగే ఉపన్యాసాలు ఇస్తారు. అంతస్థులు పోవాలంటారు. నాకూ చిన్నప్పటినుంచీ ఇదే చెప్పారు. మనిషికీ మనిషికీ మధ్య ఆస్తులు ఏర్పరచిన గోడలు కూలిపోవాలని ఎంతో ఉద్రేకంగా అనేవారు. తీరా మీ కూతురిదగ్గరకు వచ్చేసరికి ఆ అంతస్థులు అడ్డు వచ్చాయి కదూ? మీరు చెప్పేది ఒకటీ నమ్మేది మరొకటీ అని నేను భావించలేదు."

కృష్ణారావు కూతురి ముఖంలోకి ఆశ్చర్యంగా చూశాడు. తన కూతురిలో ఇంత ఎదుగుదల ఉన్నదా ఆమెలోని చిలిపితనం మాత్రమే తాను ఇంత కాలం చూశాడు.

"ఎందుకు డాడీ అలా చూస్తారు? మీ అసలు రూపం నాకు తెలిసిపోయిందనేనా!" ఉద్రేకంగా అన్నది.

కృష్ణారావు అదోలా నవ్వాడు.

"కూర్చో చెబుతాను," కూతుర్ని చెయ్యి పట్టుకుని పక్క కుర్చీలో కూర్చోబెట్టాడు.

"నేను నమ్మేదీ ఇంతకాలం నేను చెప్పిందీ ఒకటే!"

"అబద్ధం!" దాదాపు అరిచింది అమూల్య.

"కాదు నిజం! ఈ అంతస్థు పోవాలని మనసారా కోరుకొనే వాళ్ళలో నేనూ ఒకణ్ణి! ఈ వ్యవస్థ మారాలనీ, అందరూ సుఖించేరోజు చూడాలనీ నేను కోరుకుంటాను. అందుకు నా పరిధిలో నా చేతనైన దోహదం నేనూ చేస్తాను."

"మరి ఇప్పుడేగా మీరు మీ అంతస్థు గురించి...."

"అంతస్థులు పోవాలని కోరుకోవడం వేరు. కాని అంతస్థులు ఉన్నాయ్. వాటి ప్రభావం సంఘజీవితం మీద ఉన్నది. నువ్వు పెరిగిన అంతస్థు వేరు. నీ సంస్కారం వేరు. నీ ఆలోచనలూ, అలవాట్లూ వేరు. శ్రీధర్ పెరిగిన వాతావరణం వేరు. సంఘర్షణ వ్యక్తుల మధ్య ఉండదు. వ్యక్తుల అభిప్రా

యాల, ఆశయాలమధ్య ఏర్పడుతుంది. మీ ఇద్దరి ఆ వాట్లుసంస్కారం ఒకటి కాదు. అతని చెల్లెళ్ళు నీలా జీన్స్ వేసుకోరు. మి కినీ వేసుకోరు. మగ పిల్లలతో స్వేచ్ఛగా ట్విస్టు డ్యాన్సులు చెయ్యరు. ఉ పిల్ల ఉదయం ఎనిమిది గంటల దాకా నిద్రపోదు. నీకు జీవితం ఒడ్డించిన స్తరిలాంటిది. వాళ్ళ బతుకులు వి స్తళ్ళకుప్టే ఈనెల దగ్గిర్నుంచి వెతుక్కు ముందుకు సాగుతాయి. జీవితం నీకు ఒక మధుర స్వప్నంలాంటి. రంగుల హరివిల్లు లాంటిది. కాని వారి అనుభవాలు వేరు. బీదతనం పాపం కాదు. ాని శాపం లాంటిది. ఆ జీవితంలో నువ్వు ఇమడలేవు."

"సారీ డాడీ! ప్రేమకు బీదతనం అడ్డు రాదు"

"ఇవన్నీ జీవితం అంటే తెలియక మా ేదే మాటలు. కలల్లో బ్రతికే వాళ్ళ ప్రేలాపన! బీదతనం అంటే ఏమి ో తెలియకుండావల్లించే చిలక పలుకులు ఇవి. నీలో జీవితాన్ని అర్థం చే కొనే పరిపక్వత ఇంకా రాలేదు. నువ్వు వూహించుకుంటున్న ప్రేమప్రపం కరిగిపోవడానికి ఎంతో కాలం పట్టదు. నాకు తెలుసు. అందుకే హెచ్చరిస్తున్నాను."

"ప్రేమకోసం ప్రాణాలు ఇచ్చిన వాళ్ళున్నా . ప్రేమకోసం రాజ్యాలు వదలుకున్నవాళ్ళున్నారు!"

"కావచ్చును! కాని ఒకటి తెలుసుకో! ( మతో పొట్ట నిండదు. ప్రేమతో మాత్రమే పిల్లలు పెరగరు. ప్రేమతో జీ ్సు కొనలేవు. కనీసం ఒక నూలుచీరె కూడా కొనలేవు. సినిమాలు చూసి అదే పేమ అని మీలాంటివాళ్ళు భ్రమపడుతున్నారు. ఇక కథల గురించి చెప్పనే క్కర్లేదు. పనిలేనివాళ్ళు సాహిత్యం పేరుతో స్వప్నాల ప్రపంచం సృష్టిం నీలాంటి వాళ్ళను జీవిత వాస్తవాలనుంచి దూరంగా విసిరివేస్తున్నారు. మీ నసుల్లోకి మత్తుమందును ఎక్కిస్తున్నారు. కాని వాళ్ళు సృష్టించే ఆ స్వర్గం ఏమీ ఉండదు. అంతా శూన్యమే! భ్రమే! తిండికిలేక బాధపడుతూ, కథ ి హీరోలనూ హీరోయిన్లనూ కార్లలోనూ, హెలీకాప్టర్లలోనూ తిప్పుతుం రు."

"ఓ! డాడీ!"

"అవునమ్మా! నేను చెప్పేది శాంతంగా వి ఆలోచించు శ్రీధర్‌కు బ్యాంకు గుమాస్తా ఉద్యోగం వేయించాను. గుం ూరులో పోస్టింగ్స్ కావాలన్నాడు, ఇప్పించుతున్నాను. ఎందుకు తెలుసా? తని ఊరు గుంటూరు పది మైళ్ళు లోపుగా ఉన్నది. ఇంటికి పెద్దకొడుకు. ద్దరు చెళ్ళెళ్ళకు పెళ్ళిళ్ళు చేయాలి. తమ్ముణ్ణి ప్రయోజకుణ్ణి చేయాలి. ఉ డ్రి ఆరు నెలల్లో రిటైర్ అవుతాడు. బస్తీలో వేరు కాపురం పెట్టే తాప ు లేదు. రోజూ బస్‌లో పల్లెటూరినుంచి గుంటూరు ఉద్యోగానికి రా ి. అతని జీతం ఎంతో తెలుసా? నువ్వు ఒక నెలలో బట్టలకూ, పిక్నిక లకు ఖర్చుపెట్టేటంత కూడా ఉండదు. నువ్వు ఆ ఇంట్లో, ఆ పల్లెలో ఉండగ ా?"

"ఉంటాను. శ్రీధర్‌తో అరణ్యంలోనైనా ండగలను."

"పూర్తిగా సినిమా డైలాగే! ఈ ప్రేమ ్రం ఎంతో కాలంనిలవదని నాకు తెలుసు. ఆ తర్వాత పశ్చాత్తాపపడతావని ాడా తెలుసు. అందుకే హెచ్చరించుతున్నాను."

"డాడీ! మీరు యింత క్రుయల్‌గా నా నసు గాయపరస్తారనుకోలేదు." రెండు చేతులలో ముఖం దాచుకుని భో ున్నది.

"ఓ! మై చైల్డ్! నన్ను అర్థంచేసుకో!' తల నిమురుతూ బాధగా అన్నాడు కృష్ణారావు.

"డాడీ! నేను సుఖంగా బ్రతకడం మీకు ష్టం లేదా!"

"అమూల్యా!"

"ఆనందాన్ని నా నుంచి దూరం చెయ్యా ునుకుంటున్నారా?"

"నువ్వేం మాట్లాడుతున్నావో నీకు ర్థం కావడం లేదు. నేను నీ తండ్రిని. నీ శత్రువును కాదు. అదుగో మీ మ్మ వస్తోంది. ఇవ్వాళంతా ఆలోచించు. సాయంత్రం కోర్టునుంచి వచ్చాక మాట్లాడుకుందాం!"

అమూల్య గబగబా తన గదిలోకి వెళ్ళి తలుపులు మూసుకుంది.

## 2

"డాడీ!"

"ఆలోచించావా?"

"నేను శ్రీధర్ లేకుండా బ్రతకలేను. శ్రీధర్‌ను మనసారా ప్రేమిస్తున్నాను అతన్నే పెళ్ళిచేసుకోవాలనుకున్నా." ఇక నా నిర్ణయానికి తిరుగు లేదు అన్నట్టు అన్పించింది.

"శ్రీధర్‌తో మాట్లాడకుండానే యీ నిర్ణయానికి వచ్చావా?"

"శ్రీధర్ నన్ను కాదనడనే నమ్మకం నాకుంది."

నిజమే శ్రీధర్‌కు అమూల్యను వివాహం చేసుకోవడానికి అభ్యంతరం ఉండనక్కర్లేదు. వయసులో ఉన్న అందరు ఆడపిల్లల్లాగే అమూల్యకు కూడా, ప్రేమ జ్వరంలో బుర్ర పనిచెయ్యడం లేదు. ప్రేమకు కళ్ళు లేవన్నారు. ఎలా అమూల్య మనస్సు మళ్ళించడం!

కృష్ణారావుకు ఒక ఆలోచన మెరుపులా వచ్చింది.

ఆ! ఒకసారి శ్రీధర్‌తో వాళ్ళ ఊరుపంపిస్తే! ఆ ఇల్లూ, ఆ ఊరూ, ఆ మనుషులూ, వారి అలవాట్లు చూసి అమూల్య తన నిర్ణయాన్ని మార్చుకొనే అవకాశం ఉన్నది.

"ఏమిటి డాడీ ఆలోచిస్తున్నారు."

"చూడు తల్లీ! నువ్వు ఒకసారి శ్రీధర్‌తో వాళ్ళ ఊరువెళ్ళి చూసిరా. వాళ్ళ పరిస్థితుల్నీ, ఆ యింటి వాతావరణాన్ని చూడు. ఆ పల్లెటూళ్ళో ఆ యింట్లో జీవితం అంతా గడపగలవో లేదో చూసి మరీ నిర్ణయించుకో. అప్పటికీ నీ నిర్ణయం అదే అయితే నేను శ్రీధర్‌తో నీ పెళ్ళి జరిపిస్తాను."

"డాడీ! మీరెంత మంచివారు!" తండ్రి మెడచుట్టూ చేతులువేసి ఆనందంతో ఊగిపోయింది.

"మీ అమ్మను ఒప్పించడం కష్టమే! అయినా నీకోసం, నీ సుఖం కోసం చేస్తాను. కాని ముందు నువ్వు బాగా ఆలోచించుకొని ఒక నిర్ణయానికిరా!"

"ఎప్పుడు వెళ్ళమంటారు."

"ఎప్పుడో యెందుకు రేపు తెల్లవారుఝామున బయలుదేరండి. మళ్ళీ ఎల్లుండి మధ్యాహ్నానికి వచ్చెయ్యండి."

"కారు........"

"అవును. కారు తీసుకెళ్ళండి."

"శ్రీధర్ ఒప్పుకోకపోతే?"

"నేను ఒప్పిస్తాగా? శ్రీధర్ ఉన్నాడా?"

"ఆ! బయటికి వెళ్ళడానికి తయారౌతున్నట్టున్నాడు."

ప్యూన్‌ను పంపించి శ్రీధర్‌ను పిలిపించాడు కృష్ణారావు.

శ్రీధర్ వచ్చాడు. అమూల్యను అక్కడ చూసి జంకుతూ నిల్చున్నాడు.

"కూర్చో!"

సంకోచంగా కుర్చీలో ఒదిగి కూర్చున్నాడు.

"చూడు బాబూ! రెండు రోజులలో నీ అపాయింట్‌మెంటు ఆర్డరు వస్తుంది."

"థ్యాంక్యూ సర్!"

"ఈ లోపల నువ్వు నాకు ఒక ఫేవర్ చెయ్యాలి."

"చెప్పండి సర్!" వినయంగా అడిగాడు.

అమూల్య రెప్ప వెయ్యకుండా శ్రీధర్‌ని చూస్తూ కూర్చుంది. అమూల్యకేసి చూడకపోయినా ఆమె తననే చూస్తున్నట్టు శ్రీధర్‌కు అన్పించసాగింది. మరీ యిబ్బందిగా అనిపించసాగింది శ్రీధర్‌కి అక్కడ కూర్చోవా

అంటే.

"అమూల్య! మా పెద్ద అమ్మాయి తె సుగా?"

"సర్!"

"ఆమెకు పల్లెటూరు చూడాలనే ోరిక కలిగింది. అమూల్య మన స్తత్వం ఏమిటో తెలుసా?"

"సర్!" శ్రీధర్‌కు అరచేతుల్లో చెమ‌ పడుతున్నయ్.

"మనసులోకి ఒక ఆలోచన వా స్తే ఏ ు. దాన్ని ఆచరణలో పెట్టేంత వరకూ నిద్ర పోదు."

శ్రీధర్ తలవంచుకుని కూర్చున్నాడు.

"నువ్వు అమ్మాయిని మీ ఊరు తీ ెళ్ళాలి. రేపు ఉదయం కార్లో బయలుదేరండి. ఎల్లుండి తిరిగి వచ్చెయ్యండి"

శ్రీధర్ ముఖంమీద స్వేద బిందువు కన్పించాయి.

అమూల్యకు అతని గాభరా చూస్తుం నవ్వు వస్తోంది.

"మగ పిల్లలకు మరీ అంత బిడియం యితే ఎలాగయ్యా!" నవ్వుతూ అన్నాడు కృష్ణారావు.

"ఎవరెవరు వస్తారు సర్!"

"మీ ఇద్దరే........"

"ఇద్దరేనా?"

"ఏం? నేనంటే నీకు భయమా?" కిల ిల నవ్వింది అమూల్య.

శ్రీధర్ యిబ్బందిగా ముఖం పెట్టాడు

"సరే సర్!"

"థ్యాంక్యూ!" అన్నది అమూల్య.

శ్రీధర్ అమూల్యకేసి చూడలేదు. విన ంచుకోనట్టు ఊరుకున్నాడు.

"కాని సర్........"

"ఏమిటయ్యా నీ సందేహం....?"

"మా ఇంట్లో అమ్మాయిగారికి కావలి ....."

"వసతులు ఉండవంటావు? ఏం పరా ేదు. పల్లెటూరు చూడాలని ముచ్చట పడుతోంది తీసుకెళ్ళు."


"అలాగే సర్!" అంటూ బ్రతుకుజీవ అన్నట్టు ఆ గదిలోంచి బయటికి వచ్చి గుండెల నిండుగా గాలి పీల్చుకున్నా డు శ్రీధర్.

శ్రీధర్ మనసు మథనపడసాగింది. కృష్ణారావుగారు ఈ ఏర్పాటు యెందుకు చేసినట్టు? అమూల్య ప్రవర్తన తన అనుమానాన్ని కలిగిస్తూనే ఉన్నది. తను ఎంత తప్పించుకుతిరిగినా ఆ మ్మాయి తనతో మాట్లాడాలని ప్రయత్నిస్తూనే ఉన్నది. తను తప్పించుకుని తి గుతున్నాడు. ఎందుకు? తనకు నిప్పుతో చెలగాటం ఆడాలని లేదు. తన అం ్తు తనకు తెలుసు. తను తిన్న యింటి వాసాలు లెక్కపెట్టేవాడు కాదు. క ఇదేమిటి? కృష్ణారావుగారు యిలాంటి ప్రోగ్రాం వేశారు! అమూల్య. క ాలని పల్లెటూరు చూడాలని రావడంలేదని తనకు తెలుసు? కృష్ణారావుగార కూడా కావాలనే అమూల్యను తనతో పంపిస్తున్నారా? అలా ఎన్నటికీ జ గదు! యిది సినిమా కాదు. కృష్ణారావుగారి అంతస్తులో ఉన్న ఏ తండ్రీ న కూతుర్ని తనలాంటివాడికి యివ్వాలని కోరుకోడు. మరి?

అమూల్యకు నిజంగానే పల్లెటూరు ాడాలనే కోర్కె కలిగించని కృష్ణారావుగారు నమ్మి ఉంటారు?

"ప్రథమ దృష్టిలో ప్రేమ" అనేదాన్ని తను నమ్మడు. కాని అమూల్య సౌందర్యం తనను ఆకర్షించింది. ఆమెను ాడాలని తన మనస్సు ఉవ్విళ్ళూరుతుంది. అయినా తను నిర్భయంగా చూ ేడు. దొంగ చూపులు చూస్తున్నాడు.

తను పిరికివాడా? తనలోని ఆత్మహీన భావం తనచేత అలా చేయిస్తుందా?




తను పిరికివాడు కాదు. అయితే తనకు ఆలోచించే వివేకం ఉన్నది. ఆ మనుషులూ, ఆ ప్రపంచం తనకు సంబంధించింది కాదని తనకు తెలుసు. అందుకే తను ఆమె ఆకర్షణకు దూరంగా ఉండటానికి ప్రయత్నిస్తున్నాడు.

## 3

"మీ కేమన్నా మతిపోయిందా?" డైనింగ్ టేబుల్ దగ్గిర కృష్ణారావు భార్య అన్నది.

"ఇంతలో ఏం కొంపలు అంటుకుపోతాయి? అమ్మాయి పల్లెటూరు చూడాలని ముచ్చట పడుతోంది."

"అందుకని వయసులో ఉన్న ఆ కుర్రాడితో అమూల్యను పంపిస్తారా?"

"ఓ మమ్మీ! యిందులో నీ అభ్యంతరం ఏమిటో నాకు అర్థం కావడంలేదు. ఆదిత్య, శేఖర్, రాజు మొదలైన కుర్రాళ్ళతో నేను ఫ్రీగా తిరగడం లేదూ? అలా తిరగడం తప్పు అని ఎప్పుడైనా చెప్పావా?"

"నువ్వు నోరు మూసుకో? అరిందానిలా మాట్లాడకు. వాళ్ళకూ యితనికీ పోలిక ఏమిటి? వాళ్ళు మన అంతస్తుకు సరితూగే వాళ్ళు. ఈ పల్లెటూరి బైతుతో, తిండికిలేక ఉద్యోగంకోసం మనల్ని ఆశ్రయించిన వాడితో నువ్వు వాళ్ళ ఊరు వెళ్ళడం ఏమిటి?"

"మమ్మీ!" దాదాపు అరిచినట్టే అన్నది అమూల్య.

"చూడు సరూ! మరీ పిచ్చిగా మాట్లాడకు. ఆ అబ్బాయితో మనం వియ్యం అందబోతున్నామా ఏమిటి? పల్లెటూరు చూడాలని సర్దా పడుతోంది."

"అయితే అవంతిని కూడా పంపించండి. ఆ కుర్రాడిమీద నాకు నమ్మకం లేదు. ఇలాంటి వాళ్ళు అమాయకులైన ఆడపిల్లల్ని బుట్టలో వేసేస్తారు. చేతులు కాలాక ఆకులు పట్టుకొని ప్రయోజనం లేదు."

అమూల్య తండ్రి ముఖంలోకి యిబ్బందిగా చూసింది.

"ఓ మమ్మీ! బోర్! నేను వెళ్ళను. రేపు నాకు వేరే ప్రోగ్రాం ఉన్నది. మా క్లాసుమేట్సు అంతా కలిసి గండిపేట వెళ్తున్నాం." అన్నది అవంతి.


"చిన్న విషయాలకు ఫస్ చెయ్యకు." అంటూ మరో మాటకు అవకాశం యివ్వకుండా లేచి వెళ్ళాడు కృష్ణారావు.

అమూల్య సగం తిన్న అన్నంతో చెయ్యి కడుక్కుని లేచి వెళ్ళిపోయింది.

సరళకు కూతురిమీద ఎక్కడలేని కోపం వచ్చింది.

ఆ రాత్రి భార్యకూ భర్తకూ మధ్య పెద్ద ఘర్షణే జరిగింది.

సీమ టపాకాయ కాదు చీమ పాకాయ




భర్త యింత చిన్న విషయంలో తన మాట కాదనడం ఏనాడూ అనుభవంలోకి రాని సరళకు ఆశ్చర్యం వేసింది.

రోషం కూడా కలిగింది తన మాట చెల్లనందుకు.

## 4

కొత్త అంబాసిడర్ విజయవాడ రోడ్డుమీన వేగంగా పోతున్నది.

బాలభానుని నులివెచ్చని కిరణాలు కారు అద్దాలమీద పడుతున్నాయ్.

వెనక సీట్లో అమూల్యా, శ్రీధరూ కూర్చొని వున్నారు. శ్రీధర్ ఓ మూలగా ఒదిగి కూర్చున్నాడు. అతను కూర్చున తీరు చూస్తుంటే అమూల్యకు నవ్వు వచ్చింది. వస్తున్న నవ్వును పెదవుల మధ్య బంధించింది.

శ్రీధర్ కారు అద్దంలోంచి బయటికి చూస్తున్నాడు.

అమూల్య శ్రీధర్‌నే చూస్తున్నది.

శ్రీధర్‌కి ఆ విషయం తెలుస్తూనే ఉన్నది

"అబ్బ! బోర్!" అన్నది అమూల్య.

శ్రీధర్ చివ్వన తల తిప్పి తిరిగి చూశాడ

"ఎంతసేపు ఇలా ప్రయాణం?"

"ఇప్పుడేగా బయలుదేరాం? మొత్తం ఐదున్నర ఆరు గంటలు పట్ట వచ్చు."

"అది కాదు నేను అంటున్నది. ఇలా మాట్లాడకుండా కూర్చుంటే ఈ ప్రయాణం ఆరు గంటలు కాదు ఆరు యుగాలు పడుతుంది."

శ్రీధర్ పలకలేదు.

"ఆడపిల్లల్ని చూసి బిడియపడే మగాళ్ళంటే నాకు యిష్టం ఉండదు."

శ్రీధర్ జవాబివ్వలేదు.

"కొందరు మగవాళ్ళు ఆడవాళ్ళను చూసి మెలికలు తిరిగిపోతారు. అలాంటి వాళ్ళంటే నాకు అసహ్యం!"

"ఇవన్నీ నాకెందుకు చెబుతున్నట్టు?" కొంచెం తీవ్రంగా ఉన్నది శ్రీధర్ కంఠం.

"మీకూ ఆడపిల్లలంటే బిడియం కనకే. వాళ్ళను చూసి ముడుచుకు పోతారు కనకే."

"అలాగని ఎవరన్నారు?"

"నేను చూడటం లేదూ?"

"ఏమిటి మీరు చూస్తున్నది?"

మరి ఆ కూర్చోవడం ఏమిటి?"

"మీ ఒళ్ళో కూర్చోమంటారా?"

అమూల్య ఆశ్చర్యంగా అతని ముఖంలోకి చూసింది. వర్ణాలేదు! గట్టివాడే!

"ఇన్నిటికీ మీకు ఈ బుద్ధి యెందుకు పుట్టినట్టు?" శ్రీధర్ సూటిగా అమూల్య ముఖంలోకి చూస్తూ అడిగాడు.

అమూల్య చూపులు వాలిపోయాయి. ఎంత తీక్షణంగా ఉన్నయ్ ఆ చూపులు! కళ్ళలోనుంచి దూసుకుపోయి గుండెల్లో దాగిన రహస్యాలను బయటికి లాగేలా ఉన్నయ్! అమూల్యకు తమాషా అనుభూతి కలిగింది. అతని బలంగా, తెల్లగా ఉన్న చేతుల కేసి చూస్తూ కూర్చుంది.

"చెప్పరేం?"

"ఏమిటి?"

"మీకు మా ఊరు చూడాలనే దుర్బుద్ధి యెందుకు పుట్టినట్టు?"

"ఎందుకేమిటి? చూడాలనిపించింది. అంతే!"

"అంతేనా?" అదోలా పలికింది శ్రీధర్ కంఠం.

అమూల్య వెంటనే సమాధానం యివ్వలేకపోయింది.

ఇతనికి తనలోని బలహీనత తెలిసిపోయింది. తెలిసీ మరి అలా ఎందుకు ప్రవర్తిస్తున్నాడు? తనంటే ఇష్టం లేదా? అతని ధోరణి చూస్తుంటే తను అనుకున్నంత మెత్తటివాడేం కాదు. తన ప్రేమను తిరస్కరిస్తే?

తన ప్రేమను అతను తిరస్కరిస్తాడా! అసంభవం! తను అతనికంటే ఏ విషయంలో తీసిపోయింది!

తనకంటే ముందు ఎవరికైనా మనసిచ్చాడేమో? మరదలు పిల్ల ఉందేమో!

అమూల్యకు ఊపిరి ఆడనట్టు అయింది. కిటికీ అద్దం దించింది. రివ్వున చల్లటిగాలి కారు లోపలకు తోసుకునివచ్చింది. అమూల్య నైలెక్సు చీర కట్టుకొని ఉంది. పైట ఎగిరివెళ్ళి శ్రీధర్ ముఖాన్ని కప్పేసింది. అతను ముఖంమీద పడిన పైటను తొలగించబోయాడు. అప్పుడే గాభరాగా తన పైట లాక్కోబోయిన అమూల్య చెయ్యి అతని చేతికి తగిలింది.

"సారీ!" అన్నాడు శ్రీధర్.

"ఎందుకూ! యింతమాత్రానికే ఓ ఆడపిల్ల పాతివ్రత్యం పోతుందా?" కిల కిల నవ్వింది అమూల్య.

శ్రీధర్ ఆమె ముఖంలోకి చూశాడు. ముంగురులు గాలికి యెగురుతున్నాయ్. కుడిచేత్తో వెనక్కు సవరించుకొంటున్నది. ఆమె ముఖంమీద నుంచి చూపుల్ని బలవంతంగా తిప్పుకున్నాడు.

తన మనసు అదుపు తప్పకూడదు! కూడదు అంటే మానుతుందా? మనిషి చెప్పినట్లు మనసే వింటే ప్రపంచంలో ఇన్ని కథలు ఉండేవి కావేమో? మనిషికి ఇన్ని బాధలు కూడా ఉండేవి కావు. అమూల్యకు తనంటే యిష్టం అని తనకు తెలుసు. కాని....కాని....తనేమిటో కూడా తనకు తెలుసు.

"ఏమిటి ఆలోచిస్తున్నారు? నా గురించేనా?"

"అబ్బే! అఁ ఏంలేదు."

"నాకు తెలుసు!"

"ఏమిటి?"

"మీరు నా గురించే ఆలోచిస్తోన్నారు!" మళ్ళీ కిలకిల నవ్వింది.

ఈ పిల్లకు ధైర్యం యెక్కువ.

కష్టం సుఖం తెలియకుండా పెరిగింది. ఆడా మగా తేడా లేని వాతావరణంలో స్వేచ్ఛగా పెరిగింది. ప్రపంచమంతా రంగులమయమనీ, జీవితం ఒక మధుర స్వప్నం అనీ భ్రమపడే వాతావరణంలో పెరిగింది. ప్రతి చిన్న దానికీ గలగల నవ్వడం అలా పెరిగినవాళ్ళకే వస్తుంది. 'హాయ్! హాయ్!' అంటూ చేతులు ఊపడం, ట్విస్టు డాన్సులు చేయడం—యిదే వాళ్ళ

ప్రపంచం....మనుష్యులకు యెన్నో సమస్యలుంటాయని వాళ్ళకు తెలియదు.

"నేను మీ వూరికి రావడం మీ కిష్టంలేదా?"

"అబ్బెబ్బే! అదేంలేదు. మేము బీదవాళ్ళం. మా ఇంట్లో మీకు సరైన మర్యాదలు జరుగుతాయో లేదో...."

"యూ సిల్లీ! నేను మర్యాదలకోసం రావడంలేదు."

"అదికాదు."

"ఏదికాదు."

"మిమ్మల్ని అందరూ అక్కడ వింతగా చూస్తారు. మీకు ఇబ్బందిగా వుంటుందేమోనని."

"రియల్లీ! డోంట్ వర్రీ! ఇట్ విల్ బి థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్!" ఉత్సాహంగా అన్నది.

"మీలాంటి వారికి ప్రతిదీ థ్రిల్లింగుగానే ఉంటుంది" అనుకున్నాడు శ్రీధర్.

"ప్యాంటూ షర్టూ వేసుకుంటారా?"

"ఏం?"

"అవి మా వూళ్ళో వేసుకుంటే మిమ్మల్ని ఒక వింత జంతువులా చూస్తారు."

"అంటే?"

"అదే జూకు వెళ్ళి పిల్లలు బోనుల్లో వున్న జంతువుల్ని చూసినట్టు చూస్తారు."

"మాక్సీలేవా?"

"ఏమిటి?"

"అయితే పేంటే వేసుకుంటాను. చీరలు కూడా తెచ్చుకున్నా నను కోండి...."

"ప్లీజ్ పేంటు వేసుకోకండి. మా అమ్మకు కూడా ఇష్టం ఉండదు. మా చెల్లెళ్ళు మిమ్మల్ని చూసి బెదిరిపోతారు" ముసి ముసిగా నవ్వుతూ అన్నాడు.

"మీకు నేను పేంటు వేసుకోవడం యిష్టమా లేదా చెప్పండి."

"మీరు చీరలోనే యెక్కువ అందంగా వున్నారు" అనేసి తప్పు చేసినట్టు నాలిక కరుచుకున్నాడు.

అమూల్య మనసు ఆనందంతో నిండిపోయింది.

"అయితే చీరే కట్టుకుంటాను."

"బతికించారు."

"పర్వాలేదు. బాగానే మాట్లాడగలరు."

"ఏం నాకు మాటలు రావనుకొన్నారా?"

"అలాగే అనుకొన్నాను. ఎదురుగా వున్న పేకముక్క కోసం చేయి చాపడానికి కూడా భయపడే పసివాడివి అనుకొన్నాను."

శ్రీధర్ ముసి ముసిగా నవ్వుకున్నాడు.

"ఆ పేకముక్క నాకు అక్కర్లేకపోతే కన్నెత్తికూడా చూడను. కావాలనుకుంటే అడ్డం వచ్చిన చేతుల్ని విరిచి అయినా దాన్ని పొందుతాను."

అమూల్య కళ్ళు పెద్దవి చేసి శ్రీధర్ ముఖంలోకి చూసింది.


ఆ సమయంలో శ్రీధర్‌లో యెందరో హీరోలు కన్పించారు— అమూల్యకు.

అమూల్య శ్రీధర్ ముఖంలోకి చూస్తూనే వుండిపోయింది.

"ఏమిటి చూస్తున్నారు?"

"మీ ముఖాన్ని."

సీమ టపాకాయ కాదు చీమ టపాకాయ




శ్రీధర్‌కు అమూల్య సమాధానం విని ముఖం ఎలా పెట్టాలో తెలియక ఇబ్బంది పడ్డాడు.

"మీరు చాలా అందంగా వుంటారు."

"ఆ మాట నేను అనాలి."

"ఏం? ఆడవాళ్ళు అనకూడదా?"

"సాధారణంగా అనరు."

సూర్యాపేటలో కారు ఆపి, హోటల్‌లో కాఫీ, టిఫిన్ చేశారు.

ఇద్దరిమధ్యా కొంత చనువు యేర్పడింది. శ్రీధర్ కంటే అమూల్య ఎక్కువ చొరవ తీసుకోసాగింది.

## 5

కారు గ్రామంలో ప్రవేశించేసరికి మధ్యాహ్నం రెండుగంటలు అయింది. అంత పెద్ద కారు గ్రామంలో ఎవరింటికి వస్తోన్నదో తెలుసుకోవాలనే కుతూహలం ప్రతివాళ్ళలోనూ కన్పించసాగింది.

శ్రీధర్ ఇంటిముందు కారాగింది.

శ్రీధర్ తల్లి శాంతమ్మ బయటికి వచ్చి, కారులోనుంచి దిగుతున్న కొడుకును చూసి ఆశ్చర్యపోయింది. అతని వెనకే దిగిన అమూల్యను చూసి మితిమీరిన ఆశ్చర్యంతో నోట మాట రానిదానిలా ఉండిపోయింది.

అంతలో శ్రీధర్ చెల్లెళ్ళు బయటికి వచ్చారు. అమూల్యను చూస్తూ నిలబడిపోయారు. ఇరుగు పొరుగు ఇళ్ళలోనుంచి పిల్లలూ ఆడవాళ్ళూ బయటికి వచ్చి చూడసాగారు.

అమూల్యకు ఏదోగా అన్పించింది.

శ్రీధర్ వెనకే బిక్కు బిక్కుమంటూ ముందుకు నడిచింది అమూల్య.

"మా అమ్మ!" తల్లిని పరిచయం చేశాడు.

అమూల్య శాంతమ్మకు నమస్కరించింది.

"ఎవర్రా ఈ అమ్మాయి?"

"జడ్జిగారి అమ్మాయి. మన వూరు చూస్తానంటే తీసుకొచ్చాను."

"అలాగా? రా తల్లీ!" ఆప్యాయంగా లోపలకు ఆహ్వానించింది శాంతమ్మ.

శ్రీధర్ చెల్లెళ్ళు అన్ననూ, అమూల్యనూ మార్చి మార్చి చూశారు. ఇద్దరూ ఒకరి కళ్ళలోకి ఒకరు అర్థయుక్తంగా చూసుకున్నారు. కమల పెద్ద చెల్లెలు. పదిహేడు ఏళ్ళు. ఎనిమిది పాసయింది. రెండో చెల్లెలికి పదిహేను

ఏళ్ళు. పదీ తప్పే యింట్లోనే ఉన్నది.

"అక్కా! ఆ అమ్మాయీ అన్నయ్య ప్రేమించుకొంటున్నారులా వుంది!" గుసగుసలాడింది కమల.

"ఛ! అదేం కాదు! వాళ్ళు గొప్పవాళ్ళు. జడ్జీగారి అమ్మాయి మన అన్నను ఎందుకు ప్రేమిస్తుంది?" దీర్ఘం తీసింది కమల.

"ప్రేమించుకోవడానికి గొప్పవాళ్ళు దవాళ్ళు యేమిటి?" విమల అన్నది.

"అవును! నిజమే!" సాలోచనగా అన్నది కమల.

శ్రీధర్ చెల్లెళ్ళను కేక పెట్టాడు. ఇద్దరూ లోపలకు పరుగెత్తుకొచ్చారు.

జడలు బిగించి వేసుకున్నారు. లంగా ఓణీలు వేసుకున్నారు. [illegible] చూస్తూంటే అమూల్యకు సినిమాలో పల్లెటూరి అమ్మాయిల వేషం వేసిన హీరోయిన్లలాగ అనిపించారు.

ముందు కొంచెం బెరుకు బెరుకుగా తిరిగినా కొద్దిసేపట్లోనే కమలా, విమలా అమూల్య దగ్గిర చేరి అనేక ప్రశ్నలు వెయ్యసాగారు.

వాళ్ళు అమాయకంగా అడిగే ప్రశ్నలకు నవ్వుతూ సమాధానాలు ఇచ్చింది అమూల్య.

శ్రీధర్ తండ్రి వచ్చాడు. అమూల్యను దగ్గిర కూర్చోబెట్టుకొని తన చిన్నప్పటి కబుర్లు చెప్పి నవ్వించాడు. తనూ అమూల్య తండ్రీ స్కూల్లో ఎలా అల్లరి చేసేవాళ్ళో చెప్పాడు. అమూల్య శ్రద్ధగా వినసాగింది.

---


# యువతీ యువకుల జీవితానందానికి

## మొదటి భాగం

వయస్సు వచ్చినా వక్షోజాలు పెరగకపోతే ..
మగవారికి వయసులో రావలసిన గడ్డాలు మీసాలు రాకపోతే—
మొటిమలు లేచి ముఖ సౌందర్యాన్ని పాడు చేస్తూ వుంటే....
మొదటిరాత్రి అనుభవం మదిలో మధురాతి మధురంగా నిలిచిపోవాలంటే ఏం చేయాలి?
రతిలో సుఖాల్ని చూపించే యోని శీర్షం గురించి తెలుసా?
రతిలో సుఖప్రాప్తి పొందడం ఎలా? ఎన్నిసార్లు పాల్గొనవచ్చు?
స్త్రీలకు రతిలో నొప్పి ఎందుకు? దానికి నివారణోపాయం?
రతిపట్ల జడత్వం స్త్రీలకు వస్తే పోగొట్టడం ఎలా?
రతి నిషేధాలేవిటి? జ్వరంతో ఇతర సుస్తీలతో బాధపడుతున్నపుడు రతి క్రీడలో పాల్గొనవచ్చా?
వీర్యం పోతే బలం పోతుందా?
ఒక్కొక్క వీర్యకణం అరవై రక్తపు బొట్లకు సమానమా?
వీర్యోత్పత్తికి ఏం చేయాలి?
ఇలాంటి సందేహాలకు మొదటి భాగం చదవండి.

## మూడవ భాగం

మేనరికాలు మంచివా? చెడ్డవా?
బిడ్డకు వచ్చే వంశపారంపర్య వ్యాధులను అరికట్టడం ఎలా?
బహిష్టులో కడుపునొప్పివల్ల అనర్థాలున్నాయా?
బహిష్టు వాయిదా వేయడం ఎలా?
తెల్లబట్ట వ్యాధి ఎందుకు వస్తుంది? నివారణ ఎలా?
కొందరికి సంతానం ఎందుకు కలుగదు? కలగాలంటే ఏం చేయాలి?
గర్భధారణకు ఎటువంటి కామశిల్పం వుండాలి?
ప్రసవించే సమయం ముందుగా తెలుసుకోవడం ఎలా?
కానుపుకి ముందు, తరువాత సంయోగంలో ఎప్పుడు పాల్గొనవచ్చు?
సిజేరియన్ ఆపరేషన్ చేయించుకున్నవారు రతి సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలేమిటి?
గర్భస్రావం రాకుండా మందులు, గర్భస్రావ పద్ధతులు మొదలైన రకాలు కావాలా?
భర్త భార్యకంటే చిన్నవాడయితే ఆయుక్షీణమా?
ఈ సమాచారానికి సెక్స్-సైన్స్ మూడవ భాగం చదవండి!

## రెండవ భాగం

స్వప్న స్ఖలనాల గురించి సమగ్రమైన విజ్ఞానం మీకు వుందా? స్వప్న స్ఖలనాలవల్ల నరాల బలహీనత కలుగుతుందా? శీఘ్ర స్ఖలనం కాకుండా ఆపడం ఎలా? కామ సామర్థ్యం తక్కువనిపిస్తే ఏం చేయాలి? పురుషాంగ పరిమాణం గురించి మీకు భయ సందేహాలున్నాయా? వయసుకు తగినట్లు పురుషాంగం పెరగకపోతే ఏం చేయాలి? స్త్రీల మర్మాయవ సమస్యలూ, యోని వదులైతే ఏం చేయాలి? హస్తప్రయోగం వల్ల అంగం చిన్నదవుతుందా? లైంగిక పటుత్వం పోతుందా? మొదలైన భయాల్ని ఎలా పారద్రోలాలి? స్త్రీలలో హస్తప్రయోగాన్ని గురించిన భయాందోళనలు పోగొట్టడం ఎలా? పుంసత్వం నిరూపణ. దాన్ని ఏ విధంగా కాపాడుకోవాలి? నపుంసకత్వం పోగొట్టుకోవడం ఎలా? అంగ స్తంభన వైఫల్యం గురించి అనవసరపు భయాలు ఎలా పోతాయి? సమస్త సుఖవ్యాధుల తీవ్రతను విపులీకరించి, ఆ వ్యాధుల నివారణోపాయానికి సలహాలేమిటి?

సెక్స్ సమస్యల భయసందేహాలను పారద్రోలే రెండవభాగం చదవండి!

అన్ని బుక్ స్టాల్స్‌లోనూ లభించును

శ్రీధర్ భోజనాలు అయాక వూ ౖకి వేళ్ళాడు. అలసటగా వున్న అమూల్య పడుకొని నిద్రపోయింది.

అమూల్య నిద్ర లేచేసరికి సాయ త్రం అయిదు అయింది. ఇరుగు పొరుగు ఆడవాళ్ళు అమూల్యను చూడట ౖకి రావడం "జడ్జీగారి అమ్మాయి'' అంటూ ఒకరికొకరు చెప్పుకోవటం తమ షాగా అన్పించింది. ఆ గ్రామానికి దేవలోకం నుంచి దిగివచ్చిన దేవతలా ౖను చూడటం సర్దాగా అన్పించింది అమూల్యకు.

"అబ్బాయ్! అమ్మాయి పల్లెట ు చూడటానికి వచ్చింది. ఇంట్లో కూర్చోపెడితే యేం చూస్తుంది? మన ౖతోపుకు తీసుకెళ్ళి ముంజలు తిని పించు" అన్నాడు శ్రీధర్ తండ్రి.

"అవును! అన్నయ్యా! వెళ్దాం....!" ఒకేసారి చెల్లెళ్ళు యిద్దరూ అన్నారు.

శ్రీధర్ అమూల్య ముఖంలోకి చూశాడు.

"నాకు ముంజలంటే యిష్టం! వెళ్దాం!" అన్నది.

"కొంతదూరం గతుకుల బాటలో నడవాలి!''

"నడుస్తాను'' ఉత్సాహంగా అన్నది అమూల్య.

అందరూ కారులో బయలుదేరారు. కారును వూరిబయట ఆపి, కాలి బాటన నడక ప్రారంభించారు. శ్రీధర్ ధోవతి కట్టుకొని లాల్చీ వేసుకున్నాడు. భుజంపైన చిన్న తువ్వాలు కూడా వేసుకున్నాడు. అమూల్యకు శ్రీధర్ పంచలో యింకా బాగున్నట్టు అన్పించింది. గట్టుమీద కమలా,


వెలుగుబాట: డా॥ సమరం సెక్స్ సైన్స్!

నాల్గవ భాగం

గర్భం రాకుండా ఏఏ జాగ్రత్తలు ౖసుకోవాలి? వాటిలో రకాలేమిటి?
వేసక్టమీ, ట్యూబెక్టమీలంటే ఏమిటి వాటి వల్ల నష్టాలున్నాయా?
బర్త్ కంట్రోల్ అపరేషన్లవల్ల ఒళ్ళు వస్తుందా? లైంగిక అసమర్థత కలుగుతుందా?
హస్తప్రయోగం అంటే ఏమిటి? హస్తప్రయోగం చేయి ౖ సుఖ వ్యాధులు రావా?
స్త్రీ పురుషులమధ్య స్వజాతి లైంగిక సంబంధాలు ఎలా సాధ్యం? వారికి కలిగే తృప్తి ఎలా వుంటుంది?
ఆల్కహాలు కామ సామర్థ్యాన్ని పెంచుతుందా?
వశీకరణ మందులు అంటే ఏవిటి?
రేప్ జరిగిందని నిర్ధారణ ఎలా?
వేశ్యవలన లైంగిక తృప్తి ఎక్కువా
ఏ వయసులో పురుషులలో కామ సామర్థ్యం తగ్గుతుంది? ఏ మందులు వాడాలి?
వివాహానికి పూర్వం లైంగిక సంబంధాలను గురించిన మంచి చెడ్డలు.

అన్నీ వివరంగా తెలుసుకోవటానికి నాల్గవ భాగం చదవండి!

ఐదవ భాగం

యువతుల్లో హిస్టీరియా ఎక్కువవుతోందా? ఏమిటి చికిత్స?
స్త్రీ. పురుషులలో మానసిక సెక్స్ వైపరీత్యాలు ఏమిటి?
మానసిక సెక్స్ ఆందోళనలు - వాటిని తప్పించుకోవటం ఎలా?
భగ్న ప్రేమికుల బాధలు - మానసిక వ్యభిచారం?
సన్నగా, లప్పీగా వుండాలనుందా?
ప్రేమ గుడ్డి, కామం చెడ్డదా?
పతివ్రతలూ, ఏకపత్నీవ్రతులూ; వీరి మనస్తత్వాలు ఎలా వుంటాయి?
నగ్న చిత్రాలు స్త్రీలను ఆకర్షిస్తాయా?
సెక్సులో సెంచరీలు?
అక్రమ సంబంధాలూ, సమస్యలూ?
ముద్దు పెట్టుకుంటే మూర్ఛ వస్తుందా?
గ్రూప్ సెక్స్ అంటే ఏమిటి?
కామ ప్రేరణకు కుక్కల కథలా?
కామం ఎక్కువ, తక్కువల సమస్యలూ?
కళాకారులకు కామం ఎక్కువా?
వయసు మళ్ళిన స్త్రీల అలంకరణల్లోని అంతరార్థం?
సెక్స్ కలల్లోని ఆంతర్యం ఏమిటి?
లైంగిక సాహిత్యం చదివేవారి మనస్తత్వం ఏవిటి?
సెక్స్ ఆత్మహత్యలకు దారి తీస్తుందా?
సెక్స్ స్పెషలిస్టులూ, వారి మోసాలూ

జీవితంలో మీకు తెలియని సెక్స్ గురించీ, ఇంకా ఎన్నో ముఖ్య సెక్స్ విషయాలకూ ఐదవ భాగం తప్పక చదవండి!

* అడ్వాన్సు పంపినవారికి మాత్రమే V. P. P. లో పంపబడును.

* రూ. 37-50 M. O. ద్వారా పంపిన పోస్టు ఖర్చులు ఉచితం.

ఐదు భాగాలు ఒక్కొక్కటి రూ. 7-50

నవభారత్ బుక్ హౌస్. ఏలూరురోడ్. విజయవాడ2

విమలా చంగు చంగున అతి సునాయాసంగా నడుస్తున్నారు. వాళ్ళ కాళ్ళకు చెప్పులు లేవు. అమూల్య హైహీల్సుతో అతి జాగ్రత్తగా అడుగుతీసి అడుగు వేస్తున్నది. శ్రీధర్ ముందు నడుస్తోన్నాడు. కాని ఆమె అవస్థ గమనించి ఆగాడు. "మీరు ముందు నడవండి" అంటూ ఆమె వెనక నడవసాగాడు.

అమూల్య కుడికాలు మెలికపడింది. పడబోయింది. శ్రీధర్ వెనకనుంచి పట్టుకున్నాడు.

"సారీ!" అన్నది సిగ్గుపడుతూ.

విమల అన్ననూ, అమూల్యనూ కథలో నాయకీ నాయకులుగా వూహించుకుంటూ చూడసాగింది.


"చెప్పులు వేసుకురాకుండా వుండాల్సింది." అన్నది అమూల్య.

"చెప్పులు లేకుండా నడవడం మీకు ఇంత కష్టం! ఫర్వాలేదు—చిన్నగా నడవండి—యేయ్! కమలా యేమిటా పరుగులు....?" అన్నాడు శ్రీధర్.

అమూల్యకు నడక కష్టంగా వున్నా బలే థ్రిల్లింగ్‌గా ఉంది.

తాటితోపులోకి వచ్చారు.

"ఈ తాటితోపు మాదే!" కమల అన్నది అమూల్యతో.



తాటిచెట్ల నిండా తాటికాయ గెలలు ఉన్నాయి.

"వాటిని ఎవరు కోస్తారు?" పైకి చూస్తూ అన్నది అమూల్య.

"మా అన్నయ్య" అన్నది విమల.

దూరంగా ఉన్న గుడిసెలోకి వెళ్ళి కొడవలి తెచ్చాడు శ్రీధర్.

ధోవతి మడచి మోకాళ్ళపైకి బిగించాడు. భుజంమీద ఉన్న తుండును తీసుకొని లేత గెలలు కన్పిస్తున్న తాటి దగ్గరకు వెళ్ళాడు. రెండు కాళ్ళ గిలకలకూ తువ్వాలు మెలితిప్పి బంధంవేసి చేతులు పైకెత్తి తాడిని పట్టుకొని చకచకా పైకి పాకుతున్న శ్రీధర్‌ను అమూల్య కళ్ళు అప్పగించి చూడసాగింది. శ్రీధర్ పైకి పైలా పైకి పాకిపోతుంటే తల విరిచి పైకి చూస్తోన్న అమూల్యకు కళ్ళు తిరిగినట్టు అయింది. పక్కన నిలబడ్డ విమల భుజాన్ని గుచ్చి పట్టుకొంది.

"నాకు భయం వేస్తోంది."

"ఎందుకు?"

"అక్కడ్నుంచి పడిపోతే?"

శ్రీధర్ చెల్లెళ్ళు ఇద్దరూ పకపకా నవ్వారు.

"మా అన్నయ్యకు చిన్నప్పటినుంచీ అలవాటు. మాకు తనే స్వయంగా గెలలు కోసి, ముంజలు తినిపిస్తాడు" అన్నది విమల.

"ధన్!"

తృప్తిపడి చూసింది అమూల్య. అప్పటికే విమలా కమలా పరుగు తీశారు. విడిపోయిన కాయలనూ, గెలనూ తీసుకొని అమూల్య దగ్గిరకు వచ్చారు. అంతలో మరో గెల పడింది.

శ్రీధర్ సర్రున జారుతూ నిముషంలో కిందకు వచ్చేశాడు.

"కూర్చోండి" అంటూ తను గొంతుక్కూర్చున్నాడు.

కుడి మోకాలుమీద తాటికాయను పెట్టుకొని, కొడవలితో ముచ్చికలు

కొట్టి ముంజలు చిట్లకుండా చెక్కి అమూల్యకు అందించాడు. అమూల్యకు దాన్ని యేం చేయాలో యెలా తినాలో తెలియలేదు. మరో రెండు కాయలు కోసి చెల్లెళ్ళకు యిచ్చాడు. వాళ్ళిద్దరూ బొటనవేలు గోరు గుచ్చి ముంజను పైకి తోడి తింటూ వుంటే అమూల్య కళ్ళు పెద్దవిచేసి చూడసాగింది.

శ్రీధర్ అమూల్య చేతిలోని కాయ తీసుకొని కొడవలి కొనతో ముంజల్ని పెకలించి "తినండి" అంటూ అందించాడు.

అమూల్య బిడియపడుతూ చిన్నగా తినసాగింది. అమూల్య మూడు ముంజలు తినేసరికి విమలా కమలా మూడు కాయల తాలూకు తొమ్మిది ముంజల్ని వేళ్ళతో పెకిలించి తినేశారు.

"అసలు రుచి చూడాలంటే వాళ్ళలా మీరూ తినాలి." అన్నాడు శ్రీధర్ అమూల్యను చూస్తూ.

"నాకు చేతకాదు" అన్నది అమూల్య.

"తినిచూడండి." ఒక ముంజకాయ అందించాడు.

తినడానికి అవస్థపడుతున్న అమూల్యను ముసి ముసిగా నవ్వుతూ చూస్తూ కూర్చున్నాడు.

తిరిగి వస్తున్నప్పుడు, తను యెక్కడ పడిపోతుందోనని తన పక్కనే నడుస్తున్న శ్రీధర్‌ను గురించి ఆలోచిస్తూ అమూల్య ఈ లోకాన్నే మర్చి




పోయింది.

నాన్న పాపం! తను పల్లెటూరు చూసి హడలిపోయి, తన అభిప్రాయాన్ని మార్చుకుంటుందనే భ్రమతో యిక్కడకు పంపించాడు. ఇక్కడ ఉన్న థ్రిల్ ఆ పట్నంలో ఏముంది?

ఆ రాత్రి కమలా విమలా ఒక మంచం మీద, అమూల్య మరో మంచంమీద ఒకే గదిలో పడుకున్నారు. పొద్దు పోయేంతవరకూ పట్నం కబుర్లు అమూల్యను అడుగుతూనే వున్నారు.

అమూల్యకు చాలా సేపటివరకు నిద్ర రాలేదు.

శ్రీధర్ గురించీ, అతనితో ఈ పల్లెలో గడపబోయే జీవితం గురించీ ఆలోచిస్తూ పడుకుంది.

ఆలోచనలనుంచి నిద్రలోకీ, నిద్రలోనుంచి కలల్లోకి జారిపోయింది.

## 6

అమూల్య బయలుదేరింది. "మళ్ళీ ఎప్పుడు వస్తావ్?" అంటూ కమలా విమలా చుట్టుకు చుట్టుకు తిరగసాగారు.

"మీ అన్నయ్యను అడగండి." శ్రీధర్ కేసి ంటెగా చూస్తూ అన్నది అమూల్య.

శ్రీధర్ ముఖం గంభీరంగా వున్నది. నిపించుకోనట్టే వుండి పోయాడు.

శ్రీధర్ తల్లి అమూల్యకు బొట్టు పెట్టి, రెండు రవిక గుడ్డలు యిచ్చింది.

శ్రీధర్‌కు అదోలా అనిపించింది.

"అవి యెందుకమ్మా? అలాంటి బట్టలు ాళ్ళు వేసుకుంటారా?" అన్నాడు.

"అదేమిరా అలా అంటావ్? ఆడపిల్ల ఇం కి వస్తే వట్టి చేతుల్తో పంపిస్తామా?"

"అది కాదమ్మా!"

"ఏది కాదు. ఇవ్వండి అత్తయ్యా! నేను జా ు కుట్టించుకుంటాను." అంటూ అమూల్య అందుకున్నది.

"అత్తయ్యా!" అన్న పిలుపుకు శాంతమ్మ ంగిపోయింది. శ్రీధర్ చివ్వున తల తిప్పి చూచాడు.

బయలుదేరేముందు పెట్టె తెరిచి అమూల్య విమలకూ, కమలకూ చెరొక నైలెక్స్ చీర ఇచ్చింది.

ఆ చీరలు చూసి వారి కళ్ళు మిలమిలలాడా .

అన్న ముఖంలోకి చూసి చీరెలు అందుకోవ నికి సందేహించారు.

"అవి ఎందుకమ్మా!" అంది శాంతమ్మ.

"నా సర్దాకొద్దీ యిస్తున్నాను. నా జ్ఞాపకం యిస్తున్నాను. కాదన కండి." అన్నది.

"ఊఁ తీసుకోండి! మీ అన్నయ్య ఏమీ అన లే!"

ఇద్దరూ గబుక్కున చీరెలు అందుకున్నారు.

శ్రీధర్ చరచరా బయటికి వెళ్ళిపోయాడు.

"అన్నయ్యకు కోపం వచ్చింది." గుసిసింది ల.

"పర్వాలేదు. నేను చెబుతాలే." అన్నది అమ ్య.

"మళ్ళీ ఎప్పుడు వస్తావ్?"

"ఈసారి వచ్చి నాలుగు రోజులు ఉండాలి."

"ఈసారి వచ్చి ఇక్కడే ఉంటాను." అని చెప్పాలనుకుంది అమూల్య. కాని నవ్వేసి ఊరుకుంది.

కారు బయలుదేరింది.

శ్రీధర్ గంభీరంగా ఉన్నాడు. కోప ఛాయలు ముఖంలో స్పష్టంగా కన్పిస్తున్నాయ్.

"ఏమిటో అంత సీరియస్!" చిన్నగా అన్నది అమూల్య.

"ధనవంతులు బీదవాళ్ళను ఎందుకు అంత చు నగా చూస్తారు?"

అమూల్య అయోమయంగా చూసింది.

"మా బీదతనాన్ని ఎత్తి చూపడంలో మీకు ఆ దం కలుగుతుందా?"

అమూల్య పిచ్చిదానిలా చూస్తూ ఉండిపోయిం

"బీదవాళ్ళంతా బిచ్చగాళ్ళు అనుకోవడం పొ ాటు. వాళ్ళకూ అభిమానం ఉంటుంది."

"ఏమిటి మీరనేది?"

"మేము బీదవాళ్ళం. ఒప్పుకుంటాను. ఉద్యోగ కొరకు మీ నాన్నను ఆశ్రయించాను."

"మీ మాటలు నాకు అర్థం కావడంలేదు. నే మిమ్మల్ని అవమానించానా?" దాదాపు ఏడుపు కంఠంతో అన్నది.

"మా చెల్లెలు మీలా చదువుకోలేదు. అయినా వయసుతోపాటు కోరికలూ కలుగుతాయి. మంచి బట్టలు కట్టుకోవాలని ఉంటుంది. వాళ్ళ కోరికలు తీర్చగలిగే పరిస్థితులు మాకు లేవు. మా నాన్న బడిపంతులు."

"ఇవన్నీ ఎందుకు చెబుతున్నట్టు?" మధ్యలోనే అందుకొని ప్రశ్నించింది అమూల్య.

"మీరు మా చెల్లెళ్ళకు చీరెలు ఇవ్వడంలో మీ ఉద్దేశ్యం ఏమిటి? ఒకరోజు ఆతిథ్యం ఇచ్చాం. దానికి బదులు తీర్చుకున్నారా? ఆ మాటకొస్తే మేమే మీకు ఋణపడిఉన్నాం."

"శ్రీధర్! మీరు నన్ను అపార్థం చేసుకున్నారు. నేను నా ఆధిక్యతను చూపించడానికి ఆ చీరెలు ఇవ్వలేదు. ఆ ఇల్లు నా ఇల్లు అనీ, వాళ్ళు నావాళ్ళు అనీ అనిపించింది. అందుకే ఇచ్చాను. నన్ను మీరు పరాయిదానిగా భావించినా నేను అలా అనుకోవడం లేదు. నా మనసు ఈపాటికి మీకు అర్థం అయిందనే అనుకున్నాను. మీరు అర్థం చేసుకోలేనంత అమాయకులని నేను భావించడంలేదు."

"కళ్ళు మూసుకుంటేగాని కలలు రావు. కళ్ళు తెరిస్తేగాని వాస్తవం కనిపించదు. వాస్తవాన్ని చూడగలిగిన నేను అసంభవాలను ఊహించుకుంటూ కలల్లో బ్రతకలేను. అందుకే మిమ్మల్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించడం అనవసరం."

"శ్రీధర్! నా మనసును గాయపర్చకండి." అంటూ శ్రీధర్ చేతిని గట్టిగా పట్టుకుంది. శ్రీధర్ చేతిని లాక్కోలేదు.

"నేను మిమ్మల్ని మనసారా ప్రేమిస్తున్నాను." తలవంచుకొని అన్నది.

శ్రీధర్ మాట్లాడలేదు. అదోలా నవ్వాడు.

"మీకు నన్ను చూస్తే నవ్వు వస్తోందా?"

"లేదు. నన్ను చూసుకుని నేనే నవ్వుకుంటున్నాను."

"ఎందుకు?"

"అందని ఆకాశాన్ని ఏలడానికి ప్రయత్నించడం అవివేకులు చేసే వ్యర్థ ప్రయత్నం అని నాకు తెలుసు."

"నేనంటే మీకు ఇష్టంలేదా?"

"దానివల్ల ప్రయోజనం? మీ అంతస్థు వేరు. నా అంతస్థు వేరు. నిప్పుతో చెలగాటం ఆడటం నాకు ఇష్టం వుండదు."

"శ్రీధర్!"

"అమూల్యగారూ! మా యింటి పరిస్థితి యిప్పుడే మీరు చూశారు. ఆ యింట్లో మీరు ఉండగలరా? అయినా నాలో మీరు ఏంచూసి ప్రేమిస్తున్నారు? చాలా కొద్దిరోజుల పరిచయం. నా రూపం చూశారేగాని నా స్వభావం గురించి మీకేం తెలుసు? మీ ఇంటికి ఉద్యోగంకోసం వచ్చాను. వారంరోజులుగా మీ ఇంట్లో ఓ మూల ఒదిగి ఒదిగి ఉంటున్నాను. మీ లోకం వేరు. మా లోకం వేరు. మీరు వయసులో ఉన్నారు. నన్ను చూసి ఏవేవో లేనిపోని వూహలు సృష్టించుకున్నారు. కల్పన అందంగా వుంటుంది. వాస్తవం చాలా కఠోరంగా ఉంటుంది. పిచ్చి పిచ్చి వూహలు మానేసి, మీకు తగిన వ్యక్తిని ప్రేమించండి."

"మీరు నన్ను అవమానిస్తున్నారు...." శ్రీధర్ చేతిని చటుక్కున వదిలేసింది.

కారు స్పీడు యెక్కువ అయింది. కారు డ్రైవర్‌కు తెలుగురాదు.

"నిన్ను అవమానించాలని—సారీ! మిమ్మల్ని అవమానించాలని నా ఉద్దేశ్యం కాదు."

" 'మీరు' అని మన్నించనక్కర్లేదు. 'నువ్వు' అంటే నేను సంతోషి

స్తాను."

శ్రీధర్ మాట్లాడలేదు.

"ప్రేమకు అంతస్తులు లేవు."

"అది వా స్తవాన్ని చూడలేని పిచ్చివాళ్ళ అనే మాట."

"నేను ఒప్పుకోను. మీరు ఇది చెప్పండి. మీకు నే నంటే యిష్ట మేనా....?"

"ఇష్టమే నంటాను; అందువల్ల లాభం

"మనం పెళ్ళి చేసుకుందాం!"

శ్రీధర్ ముఖం గంభీరంగా మారింది. క్షణం ఆలోచించాడు.

"మన మధ్య అంతస్తులు సుడిగాలిని సృష్టిస్తే?" శ్రీధర్ అమూల్య ముఖంలోకి చూస్తూ అడిగాడు.

"నా మనసులోని ప్రేమజ్యోతిని ఆర్పే శక్తి ఆ సుడిగాలికి ఉండదు."

"తుఫాన్ రేగితే?"

"అమూల్య ప్రేమ తుఫానుగా మారి, ఆ తుఫాన్‌ను యెదుర్కోగలదు...."

శ్రీధర్ పకపక నవ్వాడు. "నేను ఊహించింది కరక్టే!"

"ఏమిటి మీరు అనేది?" రోషంగా అనడి.

"తెలుగు నవలలు బాగా చదువుతావని..."

"అయితే?"

"అందుకే యిలాంటి డైలాగ్సు చెబుతున్నావ్?"

అమూల్య ముఖం ఎర్రబడింది. కోపంతో పెదవులు వణికాయి. మాటలు పెగలడంలేదు.

ఆమె స్థితిని అర్థం చేసుకున్నాడు.

"బాధ పెట్టా ననుకుంటాను. క్షమించండి కాని ఒకటి ఆలోచించండి. ఇదేదో పిల్లలాటగా భావిస్తోన్నారని నా అభిప్రాయం. మీ వాళ్ళు...."

"మీ కోసం నేను అందర్నీ వదులుకుంటాను."

"పేదరికం యెంత భయంకరమైందో మీకు తెలియదు. అందుకే యిలాంటి డైలాగులు వేస్తున్నావ్!"

"పేదరికం... పేదరికం.... ఆకలి.... అందరూ ఇవే మాటలు వల్లిస్తారు" వినుగ్గా అన్నది.

"ఈ మమతలూ—మమకారాలూ, ప్రేమలూ కడుపునిండా తిండి ఉన్నప్పుడే."

"మీరు యివన్నీ చెప్పి నా మనసును మళ్ళించలేరు. మా నాన్న పెద్ద ఉపన్యాసమే ఇచ్చారు."

"మీ నాన్నకు చెప్పేశావా?" ఆశ్చర్యంగా అడిగాడు.

"ఆఁ! అందుకే మా నాన్న ఈ ప్రయాణం ఏర్పాటు చేశాడు. మీ ఇల్లూ వగైరా చూసి నేను మనసు మార్చుకుంటానని ఆయన భ్రమ."

శ్రీధర్ ఆలోచనలో పడ్డాడు.

"పేదతనంలో మీరంతా బతకడంలేదూ? మీరు నా పక్కన ఉంటే ఎన్ని కష్టాలనైనా భరించగలను."


"ఇప్పుడు అలాగే అనిపిస్తుంది."

"ప్లీజ్! ఈ అంతస్తుల గురించి యింకేమీ మాట్లాడకండి. నే నంటే మీకు యిష్టం లేకపోతే చెప్పండి! నేను జన్మంతా మిమ్మల్ని తల్చుకుంటూ గడిపేస్తాను."

"అమూల్యా!" శ్రీధర్ అమూల్య చేతిని తన చేతిలోకి తీసుకొని నొక్కాడు అప్యాయంగా.

"చాలు యిక మీరేమీ చెప్పక్కర్లేదు. మీకు నే నంటే ఇష్టమే."

సీమ టపాకాయ కాదు చీమ టపాకాయ




శ్రీధర్ ఆవేశంగా అమూల్య చేతిని గట్టిగా పట్టుకున్నాడు.

"నాన్నగారితో చెప్పేస్తాను."

"ఆయన అంగీకరిస్తారా?"

"ఈ ప్రయాణం తర్వాత కూడా నేను మనసు మార్చుకోకపోతే, మీకు కూడా నే నంటే ఇష్టం అయితే వివాహం చేస్తానన్నాడు."

"నిజంగానా?"

"నిజమే"

"మీ అమ్మగారు?"

"అమ్మ ఒప్పుకోదు....కాని నాన్న మాత్రం మన వివాహం జరిపిస్తారు."

"అమూల్యా! మరోసారి ఆలోచించు. కష్టం అంటే యేమిటో తెలియని నీలాంటివారు కష్టాలను ఎదుర్కోవడం అంటే కొత్త నగల సెట్టు కోసం అలిగి మారాం చేసి జయించడంలాంటిది అనుకుంటారు."

"అబ్బబ్బ! చెప్పానుగా—నువ్వంటే నాకు యింకేమీ అక్కర్లేదని...."

"అన్నం....?"

"అక్కర్లేదు."

"బట్టలు....?"

"యూ నాటీ!" చేతిమీద గోముగా కొట్టింది.

"డ్రైవర్!"

"వాడికి తెలుగు రాదులే."

"ఇన్నిటికీ నే నంటే నీకు ఇష్టమేనా?"

"వెన్నెలంటే యెవరికి యిష్టం ఉండదు?"

"మరి అంత తప్పించుకొ తిరిగేవాడినివేం?"

"నా అంతస్తును నేను మర్చిపోలేను కనుక!"

"నన్ను చూడగానే ఏమనిపించింది?" అడిగింది అమూల్య.

"మనిద్దరి మధ్యా జన్మ జన్మల బంధం ఏదో ఉన్నది అనిపించింది. నానుంచి ఒక ఏదో అతి ముఖ్యమైన భాగం విడిపోయినట్టు, దాని వియోగ దుఃఖంలో ఇంతకాలం కాలిపోతున్నట్టు, అకస్మాత్తుగా ఆ అతి ప్రియమైన నాలోని భాగాన్ని కలుసుకున్నట్టూ అన్పించింది."

అమూల్య ముఖం చేటంత చేసుకొని కళ్ళు పెద్దవి చేసి శ్రీధర్ ముఖంలోకి ముగ్ధురాలై చూడసాగింది.

శ్రీధర్ పక పక నవ్వాడు.

"డైలాగ్సు ఎలా ఉన్నాయ్? అద్భుతంగా ఉన్నాయ్ కదూ?"

అమూల్య ముఖం చిన్నబుచ్చుకుంది

"నిన్ను చూడగానే అమ్మాయి చాలా అందంగా ఉంది అనుకున్నాను."

"ఆ తర్వాత?"

"ఆ తర్వాత ఇంకేమీ అనుకోలేదు, ఎందుకంటే ఆలోచించి లాభం లేదనుకున్నాను. అంతే!"

"ఇప్పుడు?"

"ఇప్పుడు నిన్ను నా కళ్ళలో దాచుకొని కళ్ళు మూసుకోవాలని వుంది."

"ఎందుకు?"

"నిన్ను నేను మాత్రమే చూడాలనీ, నువ్వు మరొకర్ని ఎవర్నీ చూడకూడదనీ...."

"యీ నాటి! పలకరిస్తేనే బెదిరిపోయే వాడివి. యెన్ని కబుర్లు చెబుతున్నావ్! అన్నీ అబద్ధాలే!"

"నా సంగతి అలా వుంచి. నువ్వు మీ నాన్నకు నీ నిర్ణయాన్ని తెలియజేసేముందు మరోసారి తాపీగా ఆలోచించుకో"

"ఆలోచించడానికి ఇంకేం లేదు."

శ్రీధర్ ఆలోచిస్తూ కూర్చున్నాడు.

అమూల్య శ్రీధర్ ముఖంలోకి చూస్తూ కూర్చుంది.

## 7

పెళ్ళి ముహూర్తం నిశ్చయించబడింది జడ్జి కృష్ణారావుగారికీ ఆయన భార్యకూ మధ్య హోరా హోరీ ఘర్షణ జరిగింది. సరళ ఈ పెళ్ళి జరిగితే తను ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించింది.

అమూల్యను ప్రేమించిన ఆదిత్య పిచ్చివాడిలా అమూల్య చుట్టూ తిరిగాడు. ఏడ్చాడు. ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. ఆజన్మబ్రహ్మచారిగా వుండిపోతానన్నాడు.

మొత్తమ్మీద వివాహానికి ముహూర్తం పెట్టారు. ఆరోజు రానే వచ్చింది. ఇంట్లో జరిగే మొదటి పెళ్ళి బ్రహ్మాండంగా జరగాలని తల్లిదండ్రులు ఎన్నో వూహించుకున్నారు. చివరకు అతి సన్నిహితులను మాత్రం పిలిచి, సింపుల్‌గా చెయ్యడానికి నిర్ణయం జరిగింది. అమూల్య అన్న పెళ్ళికి ముందు రోజు వచ్చాడు.

విడిదిలో దిగిన వాళ్ళను ఎవరూ పట్టించుకోలేదు. కృష్ణారావుకు ఆ విషయం ముందే తెలుసు. అందుకే తన ఆఫీసు వాళ్ళను వియ్యాపువారి మర్యాదలకు పురమాయించాడు. పెళ్ళికి ముందు బావమరిది లాంఛనప్రాయంగా వెళ్ళి శ్రీధర్‌ని ముహూర్తానికి తీసుకువచ్చాడు.

శ్రీధర్ కట్నం తీసుకోనని చెప్పాడు.

అమూల్య పెళ్ళికూతురి అలంకరణలో అద్దంముందు కూర్చునివున్నది. చుట్టూ స్నేహితురాళ్ళు వున్నారు. తల్లి లోపలకి వచ్చింది. అక్కడ వున్న వాళ్ళందర్నీ బయటికి పంపించింది.

"అమూ!"

"మమ్మీ!"

"చివరిసారి చెబుతున్నాను. ఇంకా మించిపోలేదు."

"మించిపోయింది మమ్మీ! మరో అర్ధగంటలో...."

"పెళ్ళికొడుకు వస్తాడు. అయినా పర్వాలేదు. నేను ఈ పెళ్ళి ఆపిస్తాను."

"నీ కూతురు పెళ్ళి పీటలమీద ఆగిపోయిందంటే నీకు అవమానం కాదూ?"

"నీకోసం అవమానాన్ని భరిస్తాను."

"నాకోసమే మరి ఈ పెళ్ళిని అంగీకరించవచ్చునుగా?"

"నీ జీవితం నాశనం అవుతూవుంటే నేను చూస్తూ వుండలేక పోతున్నాను."

"ఈ జీవితం నేను కోరుకున్నది. ఇందులో కష్టమైనా సుఖమైనా నేనే భరిస్తాను."

"ఆ జీవితం నువ్వు భరించలేవు. నాకు తెలుసు. మరోసారి ఆలోచించు. నేను నీకు శత్రువును కాను. నిన్ను కని పెంచిన తల్లిని."

"ప్లీజ్ మమ్మీ!"

"నీ భవిష్యత్తు గురించి ఎన్ని కలలు కన్నానో!"

"ఇంకేమీ చెప్పకు మమ్మీ!"

"ఒకరోజు నువ్వు ఏడుస్తూ ఈ ఇంటికి తిరిగి వస్తావు. నా గుండెల్లో తలదాచుకొని, నా మాట విననందుకు పశ్చాత్తాపంతో కుమిలిపోతావు."

"అలా యెన్నటికీ జరగదు." దృఢంగా పలికింది అమూల్య.

"ఆ రాస్కెల్ ఈ ఇంట్లో అడుగుపెట్టినప్పుడే అనుకున్నాను. పిల్లిలా వచ్చాడు. వదిగి వదిగి తిరిగాడు. ఈ ఐశ్వర్యం మీద కళ్ళు వడ్డాయి. నిన్ను బుట్టలో వేశాడు. అందుకే చిల్లి కానీ కట్నం ఇవ్వదల్చుకోలేదు."

"నువ్వు పొరబడుతున్నావ్ మమ్మీ! నువ్వు ఇచ్చినా శ్రీధర్ తీసుకోవడానికి సిద్ధంగా లేడు. అతను నన్ను మనసారా ప్రేమిస్తున్నాడు. అతను బీదవాడే కావచ్చును. అభిమానం లేనివాడు కాదు."

"అబ్బో! నేనూ చూస్తాగా ఈ అభిమానాలు యెంత కాలం వుంటాయో!" రుసరుసలాడుతూ బయటికి వెళ్ళిపోయింది సరళ.

తల్లి వెళ్ళినవైపే చూస్తూ నిట్టూర్చింది అమూల్య.

## 8

అమూల్య మూడు నిద్రలకు అత్తవారింటికి వచ్చింది.

జడ్జీగారి అమ్మాయిగా వచ్చినప్పుడు, ఆ పల్లె వాతావరణంలో లభించిన ఆనందం కోడలుగా వచ్చినప్పుడు కన్పించలేదు. ముఖ్యంగా తడికల వెనకస్నానం చేస్తున్నప్పుడు చిరాకు వేసింది. కాళ్ళకింద బురద. చీదర చీదరగా అన్పించింది.

జడ్జీగారి అమ్మాయిగా వచ్చినప్పుడు ఇరుగు పొరుగుల పలకరింపులు మరోలా ఉన్నయ్.

"కాంతమ్మా! అదృష్టవంతురాలివే. కోటలో పాగా వేశావ్! కట్నం యెంత ఇచ్చారేమిటి? ఆ పట్నంపిల్ల ఈ పల్లెటూళ్ళో వుండగలదా?"

"పెళ్ళి చేసుకున్నాక ఉండక ఏం చేస్తుందేం?"

"ఏమే కోడలు పిల్లా! మా వాణ్ని వల్లో వేసుకున్నావ్!"

"కోడలు ఏం తెచ్చిందీ?"

"ఫ్రిజ్ కూడా తెచ్చిందటగా?"

"నగలు ఏం పెట్టారు?"

రకరకాలుగా అడుగుతూవుంటే అమూల్యకు చిరాకు వేసింది.

"చూస్తారా!" అంటూ అత్తగారూ ఆడబిడ్డలూ అమూల్య తెచ్చినవస్తువులూ, నగలూ చూపిస్తూ వుంటే ఆమెకు మరీ చిరాకు వేసింది.

"వదినా ఇవాళ పేరంటానికి వెళ్తున్నాను. నీ చీర ఒకటి ఇవ్వవూ కట్టుకుంటాను." పెద్ద ఆడబిడ్డ అడిగింది.

అయిష్టంగానే ధర్మవరం పట్టుచీర యిచ్చింది.

పేరంటంనుంచి వచ్చేసరికి ఆ చీర బాగా నలిగిపోయింది. విడిచి చుట్ట చుట్టి దండెంమీద పడేసింది కమల. అమూల్యకు ఎక్కడలేని కోపంవచ్చింది:

కొనీ దిగమింగుకుంది.

"అమూల్యా?"

"ఊఁ"

"చివరకు జయించావు." ఆ రాత్రి అమూల్యను దగ్గరకు తీసుకుంటూ అన్నాడు శ్రీధర్.

"నేనా మీరా? అందరూ మీదే అదృష్టం అంటున్నారు." అంటూ శ్రీధర్ కౌగిలిలో ఇమిడిపోయింది.

"నిజమే? నాదే అదృష్టమంతా?"

"ఈ పెళ్ళి మా వాళ్ళకి ఎవరికీ యిష్టం లేదు. ఎంత పోరాడాల్సి వచ్చిందో తెలుసా? చివరకి మా అన్నయ్యకు కూడా ఇష్టం లేదు. పాపం? ఆదిత్య అయితే సరే సరి."

"అతనెవరు?"

"నువ్వు కనిపించకముందు అతన్నే చేసుకోవాలనుకున్నాను."

"ఐ సీ."

"ఏం? జలసీగా ఉందా?"

"అవును."

"చివరి నిముషంలో కూడా అమ్మ నాకు నచ్చచెప్పడానికి శతవిధాల ప్రయత్నించింది. ఒకవేళ అమ్మ మాట వింటే ఏం చేసేవారు?"

"బలవంతంగా ఎత్తుకెళ్ళి రాక్షస వివాహం చేసుకొనే వాడిని."

"బాబోయ్? తలెత్తి చూడటానికి భయపడేవారే?"

"నువ్వు చూడనప్పుడు చూసేవాడ్ని."

"అమ్మ దొంగ? నాకు తెలియదు."

అమూల్య చిరునవ్వు నవ్వింది.

"ఎందుకు నవ్వుకుంటున్నావ్?"

"నాకు చాలా సంతోషంగా ఉన్నది."

"నాకం లేదా?"

"అవును? అయినా ఒకోసారి భయం వేస్తోంది. మధ్య మధ్య దిగులుగా ఉంటోంది?"

"ఎందుకూ?"

"అమ్మ అన్న మాటలు నిజం అవుతాయేమోనని?"

"ఏమన్నది ఏమిటి?"

"నేను ఒకరోజు ఏడుస్తూ తిరిగి తనదగ్గరకే వస్తానని ఆశీర్వదించింది." దిగులుగా అన్నది అమూల్య.

"అమూల్యా"

"శ్రీధర్?"

"నీకు ఆ మాటలు ఇప్పుడు ఎందుకు గుర్తు వచ్చాయ్. ఇప్పటినుంచే నీలో అనత్ప్తి బయలుదేరిందా?"

"ఛా? ఛా? అదేం కాదు. ఎందుకో అమ్మ మాటల్ని మర్చిపో లేకుండా వున్నాను."

"అలాంటి భయాలు పెట్టుకోకు. నేను భార్యను పోషించలేనంత అసమర్థుడ్ని కాను. మా అమ్మ చాలా మంచిది. నిన్ను కన్న కూతురిలా చూసుకుంటుంది."

"నువ్వుండగా నాకేం భయం?"

"ఆడవాళ్ళంతా ప్రశ్నలతో విసిగించినట్టున్నారు?"

"బోర్? మరీ మొరటుగా మాట్లాడతారు. బోరు కొట్టేసింది. కొత్త కనక ఊరుకున్నాను."

"పల్లెటూరివాళ్ళు అలాగే మాట్లాడతారు."

సీమ టపాకాయ కాదు చీమ టపాకాయ




పై ఫోటోలోని వ్యక్తి కార్టూనిస్టుల నియోజకవర్గం నుంచి పార్లమెంటుకు ఎన్నికై "గత ఐదు సంవత్సరాలుగ" కనపడుట లేదు. ఆచూకి తెల్పిన వారికి తిరిగొచ్చిన కార్టూన్లు బహుమతిగ ఇవ్వబడును!

"హారిబుల్! నేను మాత్రం అలాంటి టాక్స్ యెంటర్టైన్ చెయ్యను!"

"అమాయకులు!"

"మరి అప్పుడు నేను వచ్చినప్పుడు ఇలా మాట్లాడ లేదేం? ఎవరంటే వాళ్ళు వచ్చి ఏమే కోడలు పిల్లా అంటూ బుగ్గలు సాగదీస్తారు."

"అప్పుడు నువ్వు జడ్జిగారమ్మాయిగా వచ్చావు. ఇప్పుడు ఈ ఊరి కోడలిగా వచ్చావు. వాళ్ళలో ఒకదానిగా భావిస్తున్నారు. అందుకే అంత చనువుగా...."

"అదేం చనువు బాబూ? నాకు నచ్చలేదు. మీ చెల్లెళ్ళు కూడా వాళ్ళకు తగ్గట్టే మాట్లాడతారు."

శ్రీధర్ ముఖంలో భావాలు మారడం గమనించింది అమూల్య.

"పన్నెండు అయిందా? నిద్ర రావడంలేదా?" మాట మార్చింది.

"నీకు వస్తున్నదా?"

"ఊఁహూ!"

"జోలపాడనా?"

"ఊఁ"

అమూల్య నవ్వుతూ అతని జుట్టులోకి వేళ్ళుపోనిచ్చి చెరపసాగింది.

## 9

వాకిట్లో టాక్సీ నిలబడి ఉన్నది.

అమూల్య ముస్తాబు అవుతోంది. గదిలో నుంచి యింకా బయట పడలేదు.

"ఒరేయ్? శ్రీ ఆ కారు యెవర్దిరా?" శాంతమ్మ కొంగుకు చేతులు తుడుచుకుంటూ అడిగింది.

"కారు కాదమ్మా? టాక్సీ? అమూల్యను గుంటూరు సినిమాకు తీసుకెళ్దామని. మరీ యీ ఊళ్ళో యెక్కడికీ వెళ్ళడానికి లేదు. బస్తీవాళ్ళకు ఒకే చోట కూర్చోవాలంటే విసుగ్గా ఉంటుంది."

"మంచిపని చేశావ్? టాక్సీ ఎంతకు కట్టాడు?"

"రానూ పోనూ వందరూపాయలు."

"వందరూపాయలే? బస్‌కు వెళ్తే రానూపోనూ ఐదు రూపాయల్లో పోతుంది కదరా!"

"అమూల్యను....అందులో కొత్తగా వచ్చింది....బస్‌లెక్కే అలవాటు లేదమ్మా!"

"అంత పెద్ద కారు యిద్దరికీ యెందుకు ఎటూ వంద ఖర్చు చేస్తున్నా రాయె; కమల్ని, విమల్ని కూడా తీసుకెళ్ళకూడదూ?"

శ్రీధర్ గొంతులో పచ్చి వెలక్కాయ పడినట్లు అయింది.

"నీకు మతిపోయిందా యేమిటే? కొత్త దంపతులు సినిమాకు వెళ్తుంటే మధ్యలో వీళ్ళను తీసుకెళ్ళమంటావా?"

ఆశగా అన్న ముఖంలోకి చూస్తోన్న చెల్లెళ్ళ ముఖాలు ముడుచుకోవడం శ్రీధర్ చూశాడు.

"పర్వాలేదు నాన్నా! అమ్మాయిల్ని కూడా తీసుకెళ్తాం!" అన్నాడు. శ్రీధర్ మనసులో అమూల్యకు కోపం వస్తుందేమోననే అనుమానం లేక పోలేదు.

"నిజంగానా అన్నయ్యా!"

"మీ అమ్మకు మతిలేకపోతే నీకూ పోయిందేమిటిరా? ఎవరూ వద్దు. మీ ఇద్దరూ వెళ్ళిరండి" అన్నాడు తండ్రి.

బ్రతుకుజీవుడా అనుకుంటూ శ్రీధర్ అమూల్య గదిలోకి వెళ్ళాడు. అమూల్య యింకా తయారు కాలేదు. బట్టలన్నీ చిందరవందరగా పడేసింది.

"ఇంకా తయారుకాలేదా? అబ్బబ్బ! మీ ఆడవాళ్ళతో వచ్చిన చిక్కే ఇది. ముస్తాబు విషయం వచ్చేసరికి చదువుకున్నవాళ్ళూ, చదువులేనివాళ్ళూ అందరూ ఒకటిగానే ప్రవర్తిస్తారు."

"అయిందా మీ పంచాంగం చదవడం?"

"ఏమిటి రాణీగారు చిరాకుగా ఉన్నారు. దేవీ! మీ చిరాకుకు కారణం బెయ్యదియో ఎరుగంగవచ్చునా?" నాటక ఫక్కీలో పోజుపెట్టి అన్నాడు.

"వేళాకోళాలు కొంచెంసేపు ఆపండి బాబూ! నగలు కన్పించక నేను చస్తూంటేనూ?"

"నగలు కన్పించడంలేదా?" గాభరాగా అడిగాడు.

"ముత్యాలసెట్టు కన్పించడంలేదు."

"ఇవి యిక్కడకు వచ్చాక పెట్టుకున్నావా?"

"లేదు. ఇప్పుడే పెట్టుకోవాలని పెట్టె తెరిచాను."

"అవి మీ యింటి దగ్గిరే వుండి వుంటాయి" రిలీఫ్‌గా అన్నాడు శ్రీధర్.

"మా మమ్మీ అలాంటి పొరపాట్లు చెయ్యదు. ఈ తెల్లచీర పెట్టి ముత్యాల సెట్టు మర్చిపోవడం జరగదు."

"అంటే అవి యెవరైనా తీసి వుంటారని నీ అభిప్రాయమా?"

"ఏమో? నాకేం తెలుసూ?"

"ఇక్కడ అలాంటిదేమీ జరగదు. ఇంటిదగ్గిరే వుండి వుంటాయి. రేపు వెళ్తున్నాంగా?"

"అయినా అత్తయ్యను అడగండి."

"అమూల్యా? ఏమిటి నీ ఉద్దేశ్యం?"

"మీరు అనుకొనే ఉద్దేశ్యం కాదులెండి. అత్తయ్య చాలామందికి నగలు చూపించారు. ఆమెగాని ఆ సెట్టు చూశారేమోనని! అంతే!"

"వద్దు! అమ్మ బాధపడుతుంది. రేపు మీ యింటిదగ్గర వెరిఫై చేశాక అడుగుదాం!" ప్రాధేయపడుతున్నట్లు అన్నాడు శ్రీధర్.

"మీ ఇష్టం!" ముక్తసరిగా అన్నది.

"మరి తెమలు."

"మీ చెల్లెళ్ళను కూడా తీసుకెళ్ళమని అత్తయ్య అంటున్నట్లు ఉన్నారు?...."

"అమ్మకు తెలియదు. అపార్థం చేసుకోకు."

"ఇందులో అపార్థం చేసుకోవడానికి ఏముంది? పాపం అత్తయ్య నన్ను యెంతో యిదిగా చూసుకొంటున్నారు. వాళ్ళను కూడా తీసుకెళ్దాం....!"

"నిజంగానే అంటున్నావా? మధ్య వాళ్ళెందుకు లెద్దూ?"

"ఏం? సినిమా హాల్లో కౌగలించుకు కూర్చుంటామా? అందరం కలిసి సర్దాగా వెళ్ళొచ్చును. పాపం! వాళ్ళూ చిన్నవాళ్ళే! చూడాలని వుంటుంది" అన్నది అమూల్య.

శ్రీధర్‌కు అమూల్య యీ రెండు రోజుల్లోనే మానసికంగా యెంతో యెదిగినట్లు కన్పించింది. ఆడవాళ్ళు పెళ్ళి కాగానే పెద్దతనం వచ్చినట్లు ప్రవర్తిస్తారు.

"ఏమిటి ఆలోచిస్తోన్నారు? నేనే వెళ్ళి చెబుతాను" అంటూ బయటికి వచ్చింది.

"అత్తయ్యా! కమల్ని, విమల్ని కూడా తీసుకెళ్తాం!" అన్నది.

"మధ్యలో వాళ్ళెందుకమ్మా!"

"అలా అంటారేమిటి? మీరు తయారుకండి! ఊఁ త్వరగా!" ఆడ బిడ్డల్ని హెచ్చరించి తను ముస్తాబు కావడానికి వెళ్ళింది.

అందరూ బయలుదేరారు.

ఎంత మర్చిపోవాలన్నా ముత్యాల సెట్టు గురించి అమూల్య మర్చి పోలేకుండా వున్నది. ప్రయాణం చేసినంతసేపూ అన్యమనస్కంగానే వున్నది.

సినిమాహాల్లో లైట్లు ఆఫ్ కాగానే శ్రీధర్ అమూల్య చేతిని తన చేతి



లోకి తీసుకొని నొక్కాడు. "ఇంటికి ె ్ళక వడ్డీతోసహా వసూలుచేస్తాను. జాగ్రత్త" చెవిలో గుసగుసలాడాడు.

అమూల్య చిరునవ్వు నవ్వింది.

కమలా విమలా సినిమా చూడటం  నిమగ్నమై వున్నారు.

"అమూ!"

"ఊ!"

"ఏమిటి పరధ్యాన్నంగా వున్నావ్

"ఒకవేళ ముత్యాలసెట్టు పోతే మమ్మీకి యెలా చెప్పాలా అని భయంగా వున్నది."

"అలాంటి భయం నీకు అ ్ర్లేదు. ఆ విషయం యిక మర్చిపో!...."

సినిమా అయాక అందరూ హో ట కు వెళ్ళారు. కమలా, విమలా చాలా ఉత్సాహంగా ఉన్నారు. వాళ్ళ  చూస్తుంటే అమూల్యకు జాలి వేసింది. 'పాపం! ఆ పల్లెటూరు తప్ప ో జీవితం ఎరుగనివాళ్ళు' అనుకొంది.

ఆ రాత్రి కూడా అమూల్య మనసు ునసులో లేదు. అనేక అనుమానాలు తలెత్తసాగాయి.

"అదుగో మళ్ళీ పరధ్యాన్నం! ంత పోతే నేను చేయిస్తాలే!" అన్నాడు శ్రీధర్.

అమూల్య గిర్రున తల తిప్పి భ ముఖంలోకి చూసింది. ఆమె చూపులో ఎన్నో అర్థాలు స్ఫురించాయి శ్రీ ర్‌కు.

"దాని ఖరీదు యెంతో తెలుసా?"

"చెప్పు."

"మూడువేలు!"

మూడువేలు పెట్టి నగలు చేయించే ాహతు నీకు ఉన్నదా అని నిలదీసి అడిగినట్టు తోచింది శ్రీధర్‌కు.

శ్రీధర్ ముఖం గంభీరంగా మారి .

అమూల్య తన తప్పును గ్రహించి .

"శ్రీధర్! నా బాధ నగల్ని గురించి డు. హోంసిక్!" అన్నది అతని గుండెలమీద తల ఆనిస్తూ.

శ్రీధర్ మౌనంగా తల నిమురుతూ ండిపోయాడు ఎంతోసేపు.

"కోపం వచ్చిందా?" తలెత్తి అడి ది అమూల్య.

"కోపమా? లేదే!"

"అమ్మ! కోపంగానే ఉన్నారు,"

"పొద్దుపోయింది పడుకో" అంటూ శ్రీధర్ గోడవైపుకు తిరిగి పడుకొన్నాడు.

## 10

అమూల్యా శ్రీధర్ హైదరాబాద్‌కి బయలుదేరారు.

శాంతమ్మ కోడలికి పట్టుచీర పెట్ట .

"మా ఆర్థిక స్థితి నీకు తెలుసు త ఇంతకంటే యేమీ ఇవ్వలేక పోతున్నాము."

"ఇవన్నీ ఎందుకు అత్తయ్యా? మీ ప్రేమాభిమానాలు చాలు."

"నీలాంటి కోడలు దొరకడం నా దృష్టం తల్లీ!"

"వదినా మళ్ళెప్పుడు వస్తావ్?" ఆడబిడ్డ లిద్దరూ చెరోవైపు చేరి ఒకేసారి అడిగారు.

అమూల్య "మీ అన్నయ్యను  డగండి!" అన్నట్టు శ్రీధర్‌వైపు చూసింది.

"ఇప్పుడప్పుడే యెలా వస్తుంది? వచ్చేది ఆషాఢమాసం!" అన్నది శాంతమ్మ.

"చూడు తల్లీ! ఈసారి వచ్చేప్పటికి జుట్టు పెంచుకొని రావాలి. ఆ గిరిజాలజుట్టు బాగాలేదు. చక్కగా వాలుజడ వేసుకుంటే ముద్దుగా ముచ్చటగా వుంటావు తల్లీ!"

"అలాగే అత్తయ్యా....!" అంటూ ముసి ముసిగా నవ్వుకొంది అమూల్య.

"వద్దు వదినా! ఇలాగే బాగుంది" అన్నది కమల.

"నేను జుట్టు పెంచుకొంటాను. నీకు గిరిజాలు పెట్టిస్తాను. సరేనా?" అంటూ కిలకిల నవ్వింది అమూల్య.

"వెళ్ళొస్తాం అమ్మా!" శ్రీధర్ టాక్సీ యెక్కుతూ అన్నాడు.

"శెలవు ఎన్నిరోజులు పెట్టావ్?" తండ్రి అడిగాడు.

"ఎల్లుండి వరకు. నేను యెల్లుండి రాత్రికి వచ్చేస్తాను" అన్నాడు శ్రీధర్.

"లీవు పెంచడానికి వీల్లేదా?" టాక్సీలో కూర్చున్నాక అన్నది అమూల్య.

"కొత్త ఉద్యోగం. ఇప్పటినుంచే శలవలు పెట్టడం మంచిదిగాదు."

అమూల్య సమాధానం ఇవ్వలేదు.

ఆలోచిస్తూ కూర్చుంది. కళ్ళ ముందు మళ్ళీ ముత్యాల సెట్టు మెదిలింది.

## 11

"మమ్మీ!" అమూల్య పరిగెత్తుకొంటూ వెళ్ళి తల్లిని కౌగలించుకొన్నది.

అమూల్య కంఠం విని కృష్ణారావు ఆఫీసు గదిలోనుంచి బయటికి వచ్చాడు.


"డాడీ!" తండ్రి మెడచుట్టూ చేతులు వేసింది.

"పిచ్చిపిల్లా! ఇంకా పసితనం వదల్లేదు" నవ్వుతూ అన్నాడు.

"బాగున్నావా శ్రీధర్! రా! లోపలకు! అవంతీ! అవంతీ! బాపకు కాళ్ళకు నీళ్ళివు!" కృష్ణారావు చిన్నకూతుర్ని కేకపెట్టాడు.

"కాళ్ళకు నీళ్ళేమిటి? మరీ చాదస్తం!" విసుక్కుంది కృష్ణారావు

సీమ టపాకాయ కాదు చీమ టపాకాయ



భార్య సరళ.

"కాఫీలు పంపించు: రా బాబూ!" అంటూ శ్రీధర్‌ను తన ఆఫీసు గదిలోకి తీసుకెళ్ళాడు కృష్ణారావు.

అత్తగారు పలకరించకపోవడం శ్రీధర్‌కు బాధ అనిపించింది.

"ఎలా ఉందమ్మా మీ అత్తగారి ఇల్లు?"

"బాగానే వుంది. మా అత్తయ్య చాలా మంచిది మమ్మీ! నన్ను నడిస్తే అరిగిపోతానన్నట్టు చూస్తుంది."

"ఎందుకు చూడదూ? యీ జన్మలో నీలాంటి కోడలు వస్తుందని వూహించి వుండదు."

"ఓ మమ్మీ! నీ ధోరణి ఇంకా మారలేదు.

"ఏం పెట్టారు? ఎన్ని సెట్లు నగలు పెట్టారు....?" వ్యంగ్యంగా అడిగింది తల్లి.

"ఒక పట్టుచీర పెట్టారు. అంతకంటే వాళ్ళే పెట్టగలరమ్మా! అవును మమ్మీ! నా ముత్యాలసెట్టు కన్పించడంలేదు. పోయిందేమోనని భయపడ్డాను. శ్రీధర్ మాత్రం యెక్కడికీ పోదు. మీ యింట్లోనే వుంటుంది—అంటున్నాడు...."

"నీ కంటే శ్రీధర్ తెలివైనవాడు. కనుకే నిన్ను వలలో వేసుకున్నాడు. ఆ ముత్యాలసెట్టు యిక్కడే వున్నది. కావాలనే యివ్వలేదు. ఆ పల్లెటూర్లో ఆ మనుషులమధ్య పెట్టుకోవడానికి ఆ రెండురకాల సెట్లు చాల్లే అని నేనే ఇవ్వలేదు" అన్నది సరళ.

"ఓ మమ్మీ! ఎంత భయపడిపోయానో!"

మరో మాటకు అవకాశం ఇవ్వకుండా శ్రీధర్ దగ్గరకు పరుగులాంటి నడకతో వచ్చింది.

"శ్రీధర్! నువ్వే కరెక్టు! ఆ ముత్యాలసెట్టు ఇక్కడేవున్నది." సంతోషంగా అన్నది అమూల్య.

శ్రీధర్ మౌనంగా అమూల్య ముఖంలోకి చూశాడు.

"ఏమిటమ్మా!"

"ముత్యాల నగలు మమ్మీ నా బ్యాగ్‌లో పెట్టిందనుకున్నాను డాడీ."

"మీ అమ్మాయి ఆ నగల్ని అక్కడ ఎవరో దొంగిలించారని అపోహపడింది." శ్రీధర్ కంఠం అదోలా పలికింది.

"ఏమ్మా! తొందరపడి యెవరిమీదైనా అభాండం వేశావా?"

"అంతపని చెయ్యలేదులెండి." అన్నాడు శ్రీధర్.

"మమ్మీ నగల బాక్సులో పెట్టిందనే అనుకున్నాను. అందుకే అవి పోయాయని భయపడ్డాను. అంతేగాని నేను ఎవర్నీ ఏమీ అనలేదు డాడీ!" సంజాయిషీ యిచ్చుకుంటున్నట్టు అన్నది.

"సరేలే! వెళ్ళు! భోజనాలు వడ్డించమని చెప్పు!" అన్నాడు కృష్ణారావు.

"నా మీద కోపం యింకా పోలేదా?" పాలగ్లాసుతో గదిలోకి వచ్చిన అమూల్య శ్రీధర్ ముఖంలోకి చూస్తూ అన్నది.

"నాకేం కోపం లేదు."

"నిజం?"

"నిజం!"

"మరెందుకు మధ్యాహ్నం నుంచి అలా ఉన్నారు?"

"......................"

"రేపే వెళ్ళిపోవాలా?"

"అవును."

"మరో నాలుగురోజులు శెలవు పెట్టకూడదు?"

శ్రీధర్ అదోలా నవ్వాడు. "ఈ ఇంట్లో నాకున్న స్థానం ఏమిటో నాకు బాగా తెలిసింది" అనాలనుకున్నాడు. కాని అమూల్యను బాధపెట్టడం యిష్టంలేక అనలేదు.

"అయితే నేనూ వచ్చేస్తాను. మీరు లేకుండా నేను యిక్కడ ఉండను."

"ఆషాఢమాసం వస్తుందటగా?"

"గుంటూరులో యిల్లు చూడండి మనిద్దరం అక్కడే ఉందాం!"

"అంత తేలిగ్గా యిల్లు దొరకదు. అయినా మా చెల్లెళ్ళకు పెళ్ళిళ్ళు అయేంతవరకూ వేరు కాపరం పెట్టే ప్రసక్తి లేదు."

"పోనీ మా నాన్నకు చెప్పి మీకు ఈవూరికి ట్రాన్స్‌ఫర్ చేయిస్తే?"

"నాకొచ్చే జీతం మనిద్దరికీ సరిపోతుందోలేదో!"

"అదికాదు. మీరు ఇక్కడే ఉండవచ్చును. కొంతకాలం మీ జీతం అంతా ఇంటికి పంచవచ్చును."

"ఇక్కడ ఉండాలా? ఇల్లరికం ఉండమంటావా? మీ అమ్మగారి గౌరవ మర్యాదల్ని అందుకుంటూ రాజకుమారుడిలా...."

"శ్రీధర్ మా అమ్మ మనకు శత్రువు కాదు. తను నా గురించి ఏవేవో కలలు కన్నది, తీరా..."

"తీరా ఈ తిండికి లేనివాణ్ని చేసుకునేసరికి...."

"శ్రీధర్!" అమూల్య శ్రీధర్ చెయ్యి గట్టిగా పట్టుకుంది. కంఠంలో దుఃఖం గర గర లాడింది.

"అమూల్యా! బాగా ఆలోచించు. నీ భర్త అభిమానం చంపుకొని ఇల్లరికపు అల్లుడిగా ఉండడాన్ని నువ్వు మాత్రం సహించగలవా? ఆలోచించు. అందుకే నిన్ను వివాహం ముందే బాగా ఆలోచించుకోమని హెచ్చరించాను. వివాహం అయి వారం కూడా కాలేదు. అప్పుడే నీలో అసహనం బయలుదేరిందని నాకు తెలుసు."

"లేదు. శ్రీధర్! మీరు ఎలా చెబితే అలాగే చేస్తాను. మీ నుంచి దూరంగా ఉండలేక అలా అన్నాను. వీలయినంత త్వరలో వచ్చి నన్ను తీసుకెళ్ళాలి. తెల్సిందా?"

"ఓ. కే" అంటూ శ్రీధర్ భార్యను దగ్గిరకు తీసుకొన్నాడు.

అమూల్య ఈ లోకాన్నే మర్చిపోయింది.

## 12

"ఏమిటి వదినా వెతుకుతున్నావ్?"

"నా సోప్‌బాక్స్ కన్పించడంలేదు."

"బాత్‌రూంలోనే వుంది."

"నేను యిక్కడ పెట్టానే—అక్కడికెలా వెళ్ళింది?"

"నేనే తీసుకున్నాను వదినా. ఆ సబ్బు పేరేమిటి? బలే బాగుంది" అన్నది కమల.

"నా సబ్బు నువ్వు వాడడ మేమిటి?"

"ఏం ఇంతలోనే అరిగిపోతుందా?"


"మీకెలా చెప్పాలో నాకు అర్థంకావడంలేదు. నిన్న నా టవల్ విమల వుపయోగించింది. ఇవ్వాళ నా సబ్బు తీసుకున్నావ్. ఇప్పుడే చెబుతున్నా. నన్ను అడక్కుండా నా వస్తువులు మీరు ముట్టుకోవడానికి వీల్లేదు."

"ఏమిటమ్మా అమూల్యా?" శాంతమ్మ వచ్చింది.

"చూడమ్మా! ముష్టి సబ్బు! తన సబ్బుతో స్నానం చేశానని ఆవిడగారు నీతులు చెబుతోంది" మూతి తిప్పింది కమల.

"తెలియక తీసింది. ఇక మళ్ళీ ఆ పని చెయ్యొద్దని చెబుతాను. నువ్వు

సీమ టపాకాయ కాదు చీమ టపాకాయ




స్నానం చేసిరా."

"సబ్బు లేకుండా నేను స్నానం చేయను రామాన్ని పిలవండి. కొత్త సబ్బు తెప్పించుకోవాలి."

అమూల్య మాటలు శాంతమ్మకు అర్థ కాలేదు. అయోమయంగా చూసింది.

"ఏమిటి వదినా?" అంటూ రామం వచ డు.

"ఈ వూళ్ళో జాన్సన్ బేబీ సోప్ దొరు తుందా?"

"దొరకదు."

"అయితే పియర్స్ కొనుక్కురా!" అ టూ లోపలకు వెళ్ళి డబ్బు తెచ్చి యిచ్చింది.

"అమ్మా! చూశావటే! నేను వాడిన స ముట్టుకోదట. నా శరీరం అంత కుళ్ళిపోయిందనా ఆమెగారి అభిప్రాయం

"ఇదేం చోద్యమే తల్లీ."

"మీకు తెలియదు అత్తయ్యా. సబూ టవలూ ఒకరు వాడింది మరొకరూ వాడకూడదు. మా యింట్లో ఎవరి వ వులు వాళ్ళకే ఉంటాయి. ఒకరి సబ్బు మరొకరం వాడము."

"మీరంటే వున్నవాళ్ళు. గొప్పవాళ్ళు. మా యింట్లో అందరం ఒక టవలూ, ఒక సబ్బే వాడుతాం" అన్నది విమ

"మీ సంగతి నాకు అనవసరం. నా స్తువులు మాత్రం ముట్టుకో కండి...."

కమలను తల్లి కోప్పడింది. కమల ఏ స్తూ కూర్చుని అన్నం మానే సింది. శాంతమ్మకు కూడా యీ విషయ కోడలి ప్రవర్తన బాధనే కలిగించింది.

ట్యూషన్స్ చెప్పి యింటికి వచ్చి కామేశ్వరరావుకు యింటి వాతావరణంలో యేదో మార్పు కన్పించి ది. అందరూ మౌనంగానే వున్నారు....

"అమ్మాయి అమూల్యా?"

"ఏం మామయ్యా?" అంటూ వచ్చిం

"ఇదుగో నమ్మా నీకు ఉత్తరం వచ్చి . మధ్యాహ్నం పోస్టుమాన్ దారిలో కన్పించి యిచ్చాడు" అంటూ అందిం డు.

"మధ్యాహ్నం వచ్చిన ఉత్తరం య ప్పుడా యివ్వడం?" అన్నది. మామ కోడలి ముఖంలోకి చూసి ఏదో అనబో వూరుకున్నాడు.

"ఏమిటి కోడలు అదోలా వుంది?" భా ్యను అడిగాడు.

"ఈసారి వచ్చినప్పటి నుంచీ చిరాకు పరాకులాగానే ఉంటున్నది. మధ్యాహ్నం కమల దాని సబ్బు వాడిందట. ఆ భాగ్యానికి పెద్ద హంగామా చేసింది."

"పెద్ద యింటి పిల్ల! వాళ్ళ అలవాట్లు మనలా వుండవు. అయినా యీ కమలకు బుద్ధి లేదూ? ఆ అమ్మాయి సబ్బు తీయడం ఏమిటి?"

"అదేమిటండీ! ఎంత పెద్దయింటి పిల్లయినా అత్తింటికి వచ్చాక మంచీ మర్యాదా తెలుసుకోకపోతే ఎలా?"

"ఊహూ! కూతుళ్ళను వెనకేసుకు వస్తున్నావన్నమాట! అందుకే ఆ అమ్మాయి అలా వుంటోంది."

"అయ్యో నన్నంటారేమిటి? నేను కోడల్ని కూతుళ్ళకంటే ఎక్కువ గానే చూస్తున్నాను."

"పెద్దింటి పిల్ల పాపం. ప్రేమ ప్రేమ అంటూ ఈ కొంపలో వచ్చి పడింది. అందుకే మనం ఆ పిల్లకు ఏ మాత్రం బాధ కలక్కుండా చూసుకోవాలి. కొంత కాలం పోతే పరిస్థితులతో ఎటూ రాజీపడక తప్పదు."

"బాగానే ఉంది వరస! పెద్దింటి పిల్ల అని ఇంటి కోడల్ని చుట్టంలా చూడాలంటే అయే పనేనా?"

గుంటూరునుంచి వచ్చేసరికి ఆ రోజు శ్రీధర్‌కు చాలా పొద్దు పోయింది. బ్యాంకులో ఇన్‌స్పెక్షన్ ఉండటంవల్ల ఆలస్యం అయింది.

అమూల్య ఉత్తరం చదువుకుంది. భర్తకోసం ఎదురు చూస్తూ కూర్చుంది. ఎంతకూ రాకపోయేసరికి చిరాకు కోపంగా మారింది. ఆకలి లేదని అన్నం తినకుండా పడుకుంది.

తల్లి ఉత్తరం రాసింది. చెల్లెలికి వివాహం కుదిరిందట. వరుడు అమెరికాలో ఉన్నాడట. లక్ష కట్నం యిస్తున్నారు. పెళ్ళి చేసుకొని వాళ్ళు మళ్ళీ వెళ్ళిపోవాలట. సమయంలేదని వెంటనే ముహూర్తాలు పెట్టేశారు. పెళ్ళి వచ్చే శనివారం. వెంటనే కూతుర్ని రమ్మని రాసింది. అల్లుణ్ణి కూడా రమ్మని రాయనందుకు అమూల్య చాలా బాధపడింది.

శ్రీధర్ వచ్చాడు.

అమూల్య నిద్రపోతున్నట్టు నటించింది.

స్నానంచేసి భోజనంముందు కూర్చున్నాడు.

"నీ భార్య అన్నం తినలేదు." అన్నది తల్లి.

"ఏం?"

"ఆవిడగారి సబ్బు కమల వాడిందట. కోపం వచ్చింది. ఆ సబ్బు ముట్టుకోకుండా మరొకటి బజారునుంచి తెప్పించుకొని స్నానం చేసింది. మరీ విడ్డూరంగా చేస్తే ఏం బాగుంటుందిరా!"

"కాదమ్మా! వాళ్ళ అలవాట్లు వేరు. వాళ్ళల్లో మనిషికి ఒక సబ్బు, ఒక టవలు వుంటాయి. చిన్నప్పటినుంచే ఒకరు వాడింది మరొకరు వాడరు. మనలాంటి కుటుంబాలలో అలాంటి వసతులు వుండవు. అందుకే మనం అందరం ఒకే సబ్బు వాడతాం. మనకేమీ అనిపించదు. కాని వాళ్ళకు అది భరించరానిదిగా వుంటుంది. అమూల్యను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించమ్మా? అన్ని సుఖాలూ వదులుకొని యీ యింటికి వచ్చింది."

"ఇప్పుడు దాన్ని మేము రాచి రంపాన పెడ్తున్నామా?"

"చూడమ్మా! వాళ్ళకు అదీ యిదీ అని పిలవడంకూడా యిష్టం వుండదు. ఎబ్బెట్టుగా ఉంటుంది."

"ఇది మరీ బాగుందిరోయ్! కోడల్ని ఏమండీ అనమంటావా?"

"అమ్మా! నువ్వు కూడా మారిపోతున్నావ్? నేను ఏం చేయాలో నాకే తోచడంలేదు" అంటూ లేచాడు శ్రీధర్.

"అయ్యో! అదేమిటిరా పెరుగు వేసుకోకుండానే...." మాట పూర్తి

కాకుండానే వెళ్ళిపోయాడు.

అమూల్య లైటు వెలగడంతో కళ్ళు తెరిచింది.

"అన్నం తినలేదా?"

"లేదు."

"ఏం?"

"మనసు బాగాలేదు."

"చూడు అమూల్యా! చిన్న చిన్న విషయాలకు మనసు పాడు చేసుకోవడం...."

"చిన్న విషయం యేమీకాదు. అమ్మ ఉత్తరం రాసింది. అవంతి పెళ్ళి అట."

"ఎప్పుడు?"

"వచ్చే శనివారం!"

"ఇందులో మనసు బాగాలేకపోవడానికి ఏముంది? నువ్వు కావాలంటే రేపే వెళ్ళు. నేను పెళ్ళి రెండురోజులు ఉందనగా వస్తాను."

అమూల్య భర్త ముఖంలోకి జాలిగా చూసింది.

"అమ్మ నన్ను రమ్మని రాసింది. మిమ్మల్ని రమ్మని మాట మాత్రం రాయలేదు. అందుకే మనసు బాగాలేదు. మిమ్మల్ని పిలవని పెళ్ళికి నేను మాత్రం ఎందుకు వెళ్ళాలి?"

శ్రీధర్ అమూల్య భోజనం చేయని కారణం వేరుగా భావించాడు.

తీరా కారణం విన్న తర్వాత అమూల్య అపార్థం చేసుకున్నందుకు బాధపడ్డాడు.

"ఛ! ఇంతమాత్రానికే భోజనం మానేయాలా? మీ మమ్మీ గురించి నీకు తెలుసు. ఇది నీకు రాసిన పర్సనల్ ఉత్తరం. రేపు ఎటూ పెళ్ళి శుభలేఖ వస్తుంది. మీ నాన్నగారు నాకు రాస్తారు. పెళ్ళికొడుకు ఎవరట?"

"డాక్టరు చదివాడు. అమెరికాలో పని చేస్తున్నాడు. కట్నం లక్ష దాకా ఇస్తున్నారు."

"అలాగా!"

"మీకు కూడా లక్ష ఇవ్వాలని పేచీపెట్టదల్చుకున్నాను."

"అమూల్యా! వద్దు! నేను ముందే చెప్పాను. అసలే మీ అమ్మతోపాటు అందరూ మీ డబ్బు కోసం నేను నిన్ను వలలో వేసుకొన్నానని అనుకొంటున్నారు...."

"అనుకోనివ్వండి. నేను అనుకోవడం లేదుకదా?"

"నాకు అక్కర్లేదు. కావాలంటే నువ్వు నీ పేరుమీద తీసుకో. నేను మాత్రం యే పరిస్థితుల్లోనూ నీ డబ్బు ముట్టుకోను."

"అసలు నాన్నకు ఇంతమందికి లక్షలు యిచ్చే తాహతు లేదని నాకు తెలుసులెండి. అమ్మ పోరు పడలేక మంచి సంబంధం అని ఈ ఏర్పాటు చేసి ఉంటారు. నేను పెళ్ళికి పోదల్చుకోలేదు."

"అలా చేస్తే బాగుండదు. మనం తప్పక వెళ్ళాలి."

"మరీ ఇంత మంచితనం పనికిరాదు. ఈ రోజుల్లో మంచితనాన్ని అసమర్థతగా భావిస్తున్నారు."

శ్రీధర్ నవ్వేశాడు.

## 13

అవంతి పెళ్ళి అతి వైభవంగా జరిగింది.

వియ్యాలవారికి, యెక్కడ యేం తక్కువ అవుతుందోనని అతి మెళకువగా తల్లి ప్రవర్తించటం చూసింది అమూల్య. శ్రీధర్ పెళ్ళిరోజు వచ్చాడు.

*Diwali Season's Greetings to*

**JYOTI**


*AND ALL ITS READERS*

*FROM*

# Agro & Machinery Trust

RAMPURA : : SURAT-395 003

సీమ టపాకాయ కాదు చీమ టపాకాయ




ఇంటికి పెద్ద అల్లుడు. ఎవరూ పెద్దగా పట్టించుకోరు. అమూల్య అన్నయ్య పెళ్ళికుమారుడికి యెక్కడ ఏం తక్కువ అవుతుందో అన్నట్టు ఎదురెదురుగా ఉండటాన్ని కూడా గమనించింది అమూల్య.

తన వివాహంలో అన్నయ్య శ్రీధర్‌ను పెద్దగా లక్ష్యపెట్టలేదు. ఇక మమ్మీ సరేసరి! వియ్యాలవారి గురించి అసలే పట్టించుకోలేదు. అవంతి భర్త డాక్టరే కాదు ధనవంతుడు కూడా. అంతస్థుకి తగిన సంబంధం అంటూ అమ్మ మురిసిపోతున్నది.

పెళ్ళికుమారుని తల్లి "అదేమిటండీ! మీ పెద్దమ్మాయిని మరీ అంత లేని వాడికి యిచ్చారు. బ్యాంకులో గుమాస్తా అట?" అడిగింది వియ్యపురాలిని.

"ఎవరి రాత ఎవరు తప్పిస్తారు!" అంటూ నిట్టూర్పు విడిచింది అమూల్య తల్లి.

అమూల్య ఈ సంభాషణ విన్నది.

శ్రీధర్ పెళ్ళి అయిన తెల్లవారి ప్రయాణం అయాడు. కృష్ణారావు రెండురోజులు ఉండమన్నాడు. కాని శ్రీధర్ అంగీకరించలేదు. శెలవులు లేవని చెప్పాడు. శ్రీధర్ మూడురోజులు శెలవుపెట్టి వచ్చాడు. కాని ఆ వాతావరణంలో తనకు స్థానం లేదని తెలుసుకున్నాడు.

"నేను వస్తాను" అన్నది అమూల్య.

"నువ్వు రెండురోజులు వుండి రా!" అన్నాడు శ్రీధర్.

"లేదు! నేనూ వచ్చేస్తున్నాను...." అంటూ పెట్టె సర్దుకోవడానికి వెళ్ళింది.

"మీ ఆయన వెళ్ళిపోతున్నాడటగా?" తల్లి అడిగింది.

"అవును! నేనూ వెళ్ళిపోతున్నాను" పెట్టెలో చీరలు సర్దుతూ తల ఎత్తకుండానే అన్నది.

"ఎవరైనా నవ్విపోతారు. దూరపు బంధువులైనా వెళ్ళకుండా నువ్వెళ్ళిపోవడం ఏమిటి?"

"నా భర్తకు స్థానం లేనిచోట నాకూ లేనట్టే!

"అదేమిటే....? ఇప్పుడు మీ అయనకు జరిగిన అవమానం యేమిటట?...."

"అమ్మా! అనవసరంగా మాటలు పెంచకు. నాకు సమాధానం ఇచ్చే ఓపిక కూడా లేదు. మనసు నిండిపోయింది. వెళ్తున్నాను."

తల్లి వెళ్ళి తండ్రికి చెప్పింది.

"దాని యిష్టం! వెళ్ళనివ్వు!" అన్నాడు ముభావంగా కృష్ణారావు.

"అందరూ యేమనుకుంటారే నువ్వు ఇలా వెళ్ళిపోతే!" అంటూ కళ్ళనీళ్ళు పెట్టుకొంది తల్లి.

"ఎవరో యేదో అనుకుంటే నాకేం బాధలేదు" అంటూ పెట్టె తీసుకొని బయలుదేరింది.

"ఉండు. నీకోసం కొన్ని చీరెలు తీసుకెళ్ళు."

"అక్కర్లేదు. నాకు చాలా చీరలు ఉన్నయ్!" అంటూ పెట్టె తీసుకొని తండ్రి గదిలోకి వచ్చింది. శ్రీధర్ అక్కడే కూర్చుని వున్నాడు.

"నాన్నా! వెళ్ళొస్తాం."

"ఇది వుంచు!" అంటూ నోట్లకట్ట యివ్వబోయాడు తండ్రి.

"ఇప్పుడేమీ వద్దు నాన్నా! మా ఆయన దగ్గిర నన్ను యింటికి తీసుకెళ్ళే మాత్రం డబ్బు ఉందనే అనుకొంటున్నాను" అంటూ శ్రీధర్ ముఖంలోకి చూసింది.

శ్రీధర్ కళ్ళు అభిమానంతో మిలమిల లాడాయి.

"అమ్మా!" అన్నాడు బాధగా కృష్ణారావు.

"మి నాన్నగారు బాధపడుతున్నారు. తీసుకో!" అన్నాడు శ్రీధర్.

"వద్దు నాన్నా! అవసరం అయినప్పుడు యెటూ మిమ్మల్ని ఆశ్రయించక తప్పదు."

"ఎమిటమ్మా ఆ మాటలు?"

"అవును నాన్నా....! నువ్వు చెప్పింది నిజమే....! మా అంతస్థు వేరు మీ...."

"అమూల్యా! ఏమిటి మాట్లాడుతున్నావ్? నాన్నగారితో ఇలాగేనా మాట్లాడేది?" అన్నాడు శ్రీధర్.

కృష్ణారావు అదోలా నవ్వాడు.

"పర్వాలేదు నాయనా! అమూల్య మనసు గాయపడింది. నాకు తెలుసు. ఆ బాధను నా దగ్గిర కాక మరెవరిదగ్గిర వెళ్ళగక్కగలదు!"

"నాన్నా! నన్ను క్షమించు" కళ్ళల్లో నీరు తిరిగింది.

"వెళ్ళిరండమ్మా!" అన్నాడు కృష్ణారావు.

## 14

చెల్లెలి వివాహానికి వెళ్ళివచ్చినప్పట్నుంచీ అమూల్య పూర్తిగా మారిపోయింది.

చిరాకు ఎక్కువయింది.

మాటకు ముందు ఏడుపు వచ్చేస్తున్నది. ఆ పల్లెవాతావరణంలో ఇమడటం మరీ అసంభవంగా అనిపించసాగింది. ఏదో అసంతృప్తి తేలు పిల్లలా మనసులో నిరంతరం కదులుతూ వున్నది.


శ్రీధర్ అమూల్యలో వచ్చిన మార్పును గమనిస్తూనే వున్నాడు. లోలోపల బాధపడుతున్నాడు.

ఆదివారం. ఉదయమే ఇద్దరూ గుంటూరు వెళ్ళారు. మధ్యాహ్నం మేట్నీ సినిమా చూసి తిరిగి వచ్చారు. అమూల్య గదిలోపలకు వచ్చేసరికి విమల మంచం మీద పడుకొని నవల చదువుతున్నది. అమూల్యను చూసి చివుక్కున లేచి మంచం దిగింది.

"ఈ మంచం మీద పడుకున్నావేం?" అమూల్య విసుగ్గా అడిగింది.

"ఏం పడుకోకూడదా ఏం?" అన్నది విమల మొండిగా.

"ఒకరి మంచం మీద పడుకోవడమే కాకుండా సిగ్గులేకుండా సమాధానం కూడా ఇస్తున్నావా?" అంటూ మంచంమీది దుప్పట్లు లాగి ఒక మూలకు గిరాటు వేసింది.



విమల ఏడుస్తూ వెళ్ళి తల్లికి చెప్పింది. శ్రీధర్ ...న్న చూశాడు. అమూల్య మాటలు విన్నాడు.

"అన్నయ్య కూడా చవటలా వింటూ నిల్చున్నాడ...మ్మ!" అంటూ చెల్లెలు తల్లితో చెప్పడం శ్రీధర్‌కు విన్పించింది.

"అమూల్యా! చిన్న విషయాలకు రచ్చచెయ్యకు" ...న్నాడు శ్రీధర్.

"ఇది చిన్న విషయమా? మన మంచం మీద మీ చెల్లెళ్ళు పడుకోవడం ఏమిటి?"

"చూడు అమూల్యా! మధ్యతరగతి కుటుంబాల్లో ముఖ్యంగా పల్లెటూళ్ళల్లో ఇలాంటివి మామూలే. పట్నాల్లో, శ్రీమంతుల ఇళ...్లోలా మనిషికో గదీ, మనిషికో సోఫా అంటూ వేరు వేరుగా వుండవు. నువ్వు వచ్చేంత వరకూ మేమందరం ఒకే సబ్బు వాడేవాళ్ళం. టవల్స్ కూ... రెండో మూడో వుంటే ఏది కన్పిస్తే అదే ఎవరయినా వాడేవాళ్ళం. అలాగే ...ంటిల్లిపాదీ ఒక మంచం మీద కూర్చుని కబుర్లు కూడా చెప్పుకుంటారు. ...రి పడక మీద మరొకరు పడుకోకూడదనే ఆలోచనే వీరికి రాదు. నీ సంస...రం వేరు. నీ అలవాట్లు వేరు. నువ్వు చదువుకున్నదానివి. పరిస్థితుల్ని అర్థ... చేసుకోవడానికి ప్రయత్నించు" అన్నాడు శ్రీధర్.

అమూల్యకు శ్రీధర్ తనకు నీతిబోధ నిస్తున్నట్టు అని...ంచింది.

"అవున్లే అంతస్థుల్నిబట్టే సంస్కారం వుంటుం... వ్యంగ్యంగా అన్నది.

"అవును! అయితే ఏది గొప్ప సంస్కారం, ఏది కుసంస్కారం అనేది వేరు విషయం."

"నాకు మాత్రం ఈ సంస్కారం కుసంస్కారంగానే ...నిపిస్తున్నది."

"అలాగే ఇక్కడి వాళ్ళకు నీ ప్రవర్తన కూడా...."

"ఆపండి!"

"ఏం? ఎందుకు ఆపాలి? నీకు మాత్రం ఎవర్నయినా అవమానించే అధికారం వున్నదనుకుంటున్నావా?"

"అదంతా నాకు తెలియదు. నేను ఈ కొంపలో వుం...ల్చుకోలేదు."

శ్రీధర్ ఆదోలా భార్య ముఖంలోకి చూశాడు.

"వెంటనే గుంటూరులో ఇల్లు తీసుకుంటేనే ...

గలను."

"లేకపోతే?"

"నేను నీ కోసం పోగొట్టుకున్నది ఏమిటో నీకు తెలుసు. నా కోసం ఈమాత్రం చేస్తావనే అనుకుంటున్నాను. ఈ పల్లెటూర్లో, ఈ ఇంట్లో, ఈ మనుష్యుల మధ్య నాకు ఊపిరి సలపడం లేదు."

"అంటే నువ్వు నాకోసం త్యాగం చేశానంటావ్?"

"మరి చెయ్యలేదా?"

"ప్రేమించానన్నావుగా! ప్రేమకు అంతస్థులు లేవన్నావ్? నేను కూడా వుంటే ఏ కీకారణ్యంలోనయినా యుగ యుగాలు గడపగలను అన్నావ్!"

"అవును, అన్నాను! అదంతా నా ఫూలిష్‌నెస్ అని అర్థం చేసుకున్నాను."

"చాలా ఆలశ్యంగా తెలుసుకున్నావ్!"

"నా త్యాగాన్ని గుర్తించని బుద్ధావతారాన్ని నేను ప్రేమించానని నాకు తెలియదు."

"ఇప్పటికయినా తెలుసుకున్నందుకు సంతోషం."

అమూల్య కోపం తారస్థాయిని అందుకుంది.

"ఇవ్వాళే నేను వెళ్ళిపోతున్నాను. గుంటూర్లో ఇల్లు తీసుకున్నాక ఉత్తరం రాయండి వస్తాను."

"అది మాత్రం జరగదు."

"ఏం? ఎందుకని?"

"నేను రెండు కుటుంబాలను పోషించలేను. నాకు కొన్ని బాధ్యతలు వున్నాయ్. చెల్లెళ్ళ పెళ్ళిళ్ళు చేసేంతవరకూ ఈ వూళ్ళో వుండక తప్పదు."

"మీ జీతం మీవాళ్ళకు పంపించండి. నేను మిమ్మల్ని పోషించగలను. కావాలనుకుంటే మీవాళ్ళందర్నీ కూడా పోషించగలను. కాని ఈ అనాగరిక జనం మధ్య మాత్రం నేను వుండలేను."

మాట పూర్తి అయీ కాకుండానే అమూల్య చెంప చెళ్ళు మన్నది. కళ్ళ ముందు రంగులు కన్పించాయి. ఏం జరిగిందో తెలుసుకోవడానికి కొంత సమయం పట్టింది. తీరా తెలుసుకొని స్థాణువులా మారిపోయింది. మళ్ళీ అంతలోనే తోక తొక్కిన త్రాచులా లేచింది.

"నువ్వు....నువ్వు నన్ను కొడతావా? ఏమీ చేతకాకపోయినా ఇందులో మాత్రం మగవాడిలా ప్రవర్తించావ్! భేష్!"

"అమూల్యా!"

"ఎందుకు గొంతు చించుకుంటావ్? నీ సంస్కారమే అంత! పెళ్ళాం అంటే నీ దృష్టిలో......."

"ప్లీజ్ అమూల్యా! నన్ను క్షమించు. తొందరపడ్డాను."

"ఇంకొక్క క్షణం ఈ ఇంట్లో వుండను" అంటూ బట్టలు సర్దుకోసాగింది.

అత్తగారు ప్రాధేయపడ్డారు. మామగారు నచ్చచెప్పడానికి ప్రయత్నించారు.

అమూల్య పట్టుదల సడలలేదు.

"అందుకే మొత్తుకున్నాను. మనకు తగ్గ పిల్లను చేసుకోరా బాబూ అని! పట్నం పిల్ల, డబ్బుగలవాళ్ళ పిల్ల వద్దురా అన్నాను" అంటూ శాంతమ్మ నెత్తీ నోరూ బాదుకోసాగింది.

"నువ్వు వెళ్ళడానికి వీల్లేదు."

"ఏం శాసిస్తున్నావా?"

"భర్తగా ఆమాత్రం శాసించలేనా?"

"హూ! భర్త! ఏమీ లేకపోయినా శాసించడం మాత్రం తెలుసు."

"అమూల్యా! నువ్వేం మాట్లాడుతున్నావో నీకు అర్థం కావడం లేదు...."

"అని నువ్వు అనుకుంటున్నావు. నీకోసం నేను అన్ని సుఖాలూ వదులుకున్నాను. ఆదిత్యను పెళ్ళి చేసుకుని వుంటే లక్షాధికారి ఇంట్లో కోడలిగా వుండేదాన్ని. కాని నువ్వు మాత్రం అమ్మ కొంగు వదలవు."

"అమూల్యా!"

"అనవసరంగా అరవకు! ఇక్కడ బెదిరిపోయేవాళ్ళెవరూ లేరు. ఇప్పటికయినా నిన్ను వదిలేస్తే నీకంటే గొప్ప మొగుడే నాకు దొరుకుతాడు. నీకు మాత్రం నాలాంటి భార్య తల్లక్రిందుగా తపసు చేసినా దొరకదు."

"ఛీ! నీతో మాట్లాడటం నాదే పొరపాటు" అంటూ అక్కడినుంచి లేచి బయటికి వెళ్ళిపోయాడు.

మామగారు బ్రతిమాలినా, అత్తగారు అడ్డు వచ్చినా వినిపించుకోకుండా అమూల్య పెట్టె తీసుకొని బస్‌స్టాండుకు బయలుదేరింది.

## 15

అమూల్య వాకిట్లో టాక్సీ దిగుతుంటే పనివాడు రాముడు "పెద్దమ్మాయిగారు వచ్చారు" అంటూ పరుగెత్తుకెళ్ళి పెట్టె తీసుకున్నాడు.

కృష్ణారావు ఏదో మీటింగుకు వెళ్ళి ఇంకా రాలేదు.

ఎదురుగా వచ్చిన తల్లిని చుట్టుకుని భోరున ఏడవసాగింది అమూల్య.

"ఏమిటి తల్లీ ఏమైంది! ఎందుకు ఏడుస్తున్నావ్! చెప్పు!" అంటూ అనునయిస్తూ అడిగింది తల్లి.

కట్ట తెగిన నదిలా దుఃఖం పొంగింది అమూల్య గుండెల్లో.

"ఏమిటమ్మా! అక్క ఎందుకు ఏడుస్తుంది?" అంటూ అవంతి వచ్చింది.

తల్లి గుండెల్లో తల దాచుకొని గుండె తేలికపడేదాకా దుఃఖించింది అమూల్య.

అమూల్యను కూర్చోపెట్టింది. వంటవాడు తెచ్చిన కాఫీ తాగించింది తల్లి. అమూల్య కొంతవరకు తేరుకుంది.

అమూల్య ఇంటినుంచి బయలుదేరినప్పటినుంచీ దుఃఖం గుండెల్ని పెకలించుకొని వస్తోంది. బలవంతంగా దిగమింగుతూ ఎలాగో ఇంతదూరం ప్రయాణం చేసింది.

అమూల్యకు తనకు దుఃఖం ఎందుకు వస్తోందో కూడా అర్థం కావడం లేదు. ఒకవైపు తను ప్రేమించి పెళ్ళి చేసుకున్న భర్తకు దూరమౌతున్నది. మరోవైపు తల్లి పెళ్ళినాడు అన్నమాటలు నిజమవుతున్నాయ్. ఒకవైపు తను చేసింది తప్పుగా అనిపిస్తోంది. మరోవైపు తన త్యాగాన్ని గుర్తించని భర్తమీద కసిగా వున్నది. తనకు భర్త కావాలి. కాని జీవితం లేని పల్లెటూర్లో తను వుండలేదు. ఏం చేయాలి? పరిపరివిధాల మధనపడుతూ బలవంతంగా మనసును అదుపులో పెట్టుకొని వచ్చిన అమూల్య తల్లిని చూడగానే విందుకుండలా బద్దలైంది.

"ఏమైంది అమూ." తల నిమురుతూ ప్రశ్నించింది తల్లి.

మళ్ళీ అమూల్య కళ్ళల్లో నీరు తిరిగింది.

"కొంచెంసేపు అక్కయ్యను ఏమీ అడక్కమ్మా! ఎందుకో చాలా బాధపడుతోంది" అన్నది అవంతి.

అమూల్య అవంతి ముఖంలోకి చూసింది.



అవంతి కళ్ళు సంతృప్తితో తొణికిసలాడుతున్నాయ్. కొంచెం వళ్ళు చేసింది. వివాహమయి రెండు నెలలు కూడా కాలేదు. మనిషిలో ఏదో నిండుతనం కన్పిస్తోంది.

"ఎప్పుడు వెళుతున్నావ్? వీసా వచ్చిందా?" అవంతిని అడిగింది అమూల్య.

"ఆఁ మొన్ననే నేనూ నాన్నగారూ మద్రాసు వెళ్ళివచ్చాం. వచ్చేనెల పదో తారీఖు వెళ్తున్నాను" అన్నది వుత్సాహంగా.

"అదృష్టవంతురాలు" మనసులోనే అనుకుంది అమూల్య.

"మమ్మీ నీ దీవెన నిజమైంది."

"ఏమిటమ్మా నువ్వనేది?"

"నన్ను పెళ్లిపీటలమీదకు పంపించబోతూ దీవించావుగా! గుర్తులేదూ?"

సరళ కూతురి ముఖంలోకి చూస్తూ వుండిపోయింది.

"నేను ఒకరోజు పశ్చాత్తాపంతో కుమిలిపోతూ ఈ ఇంటికి తిరిగి వస్తానన్నావు! నీమాట విననందుకు ఏడుస్తూ వస్తానని కూడా దీవించావుగా?"

"అమూల్యా!" బాధగా అన్నది తల్లి.

"నిజం మమ్మీ! నీ దీవెన ఫలించింది."

"అమూల్యా! నేను నీ కన్నతల్లిని. శత్రువునుకాదు. నువు సుఖపడాలనే నా బాధ. శ్రీధర్‌ను చేసుకొని నువ్వు సుఖంగా వుండలేవని నాకు తెలుసు. నీ మనసును మార్చాలనే అలా అన్నాను. అంతేకాని నీ కాపరం చెడిపోవాలని కోరుకుంటానా? అసలు ఇన్నిటికీ ఏమైంది? పేచీపడి వచ్చేశావా?" ఆదుర్దాగా అడిగింది.

అమూల్య వెంటనే సమాధానం ఇవ్వలేదు.

"ఏమైందమ్మా! చెప్పు!"

"మమ్మీ! నేను శాశ్వతంగా వచ్చేశాను."

"అమూల్యా!"

"ఏం మమ్మీ? అలా వస్తే నువ్వు ఆదరించవా?"

"అది కాదమ్మా! వివాహం నూరేళ్ళ పంట! అందుకే ముందే జాగ్రత్తగా ఆలోచించుకోమన్నాను. అయినా మొండిగా నీ పంతమే నెగ్గించుకున్నావ్! సంవత్సరం తిరక్కుండానే తెగతెంపులు చేసుకోవాలనుకుంటున్నావా?"

"మమ్మీ నేను ఆ ఊళ్లో ఆ మనుష్యుల మధ్య బ్రతకలేను."

సరళ ఆలోచిస్తూ వుండిపోయింది.

"పట్నంలో పెరిగినవాళ్ళకు ఒకసారి చుట్టం చూపుగా వెళ్ళినప్పుడు పల్లెటూళ్ళు, ఆ జనం, ఆ వాతావరణం బలేగా వున్నట్టు అన్పిస్తుంది. థ్రిల్లింగ్‌గా వుంటుంది. కాని అక్కడే వుండడం ముఖ్యంగా కోడలుగా వెళ్ళి హారిబుల్ మమ్మీ! ఏమే, ఒసే, అనే అంటూ ఇరుగు పొరుగు పెద్దవాళ్ళు కూడా పిలుస్తారు. మా అత్తగారింటి వాతావరణం భయంకరం. మా ఆడబిడ్డలు నాకు చెప్పకుండా నా చీరెలు కట్టుకుంటారు. ఒకసారి కట్టుకొని పిడచల్లాచేసి, చుట్టి మూల పారేస్తారు. నా సోప్, టవల్, ఒకటేమిటి మా పడకనుకూడా కామన్‌గా వాడేస్తారు."

"ఓ మై గాడ్!" అన్నది అవంతి.

సరళ ఆలోచిస్తూ కూర్చుంది.

"అంత మాత్రానికే భర్తను వదిలేస్తావా? గుంటూరులో కాపరం పెట్టొచ్చునుగా!" అన్నది తల్లి.

"అదే నేనూ అన్నాను. ఆయన అమ్మకొంగు పట్టుకు తిరిగే అమ్మకూచి. చెల్లెళ్ళ పెళ్ళిళ్ళు అయేంతవరకూ గుంటూర్లో కాపురం పెట్టడట. చెల్లెళ్ళ పెళ్ళిళ్ళు అయ్యాక కూడా అమ్మనూ, నాన్ననూ కూడానే వుంచుకుంటాడట. మరిది లక్ష్మణుడు ఒకడున్నాడుగా? వాడుకూడా వాళ్ళతోనే వుంటాడట."

"ఊఁ"

"నన్ను కొట్టాడు మమ్మీ!"

"వ్వాట్!" అవంతి దాదాపు అరిచినట్టే అన్నది.

"కొట్టాడా? పెళ్లాన్ని కొట్టేంతటి మగవాడన్నమాట! అందులో నిన్ను.. ఎన్ని గుండెలు అతనికి....వాళ్ళ అంతస్థు ఏమిటి? మన అంతస్థు ఏమిటి? పెళ్ళాం అంటే గౌరవం లేనివాడితో...."

"నేనయితే వెంటనే విడాకులు ఇచ్చేస్తాను" అన్నది అవంతి.

"మమ్మీ నన్ను ఇన్‌సల్ట్ చేశాడు. నేను మళ్ళీ అతని ముఖంకూడా చూడను. డైవర్సు చేస్తాను."

"మీ డాడీ ఒప్పుకోరేమో!"

"మమ్మీ! నేను మళ్ళీ వెళ్ళను మమ్మీ! నేను అంటే లక్ష్యంలేదు. నేను ఎంత త్యాగం చేసాను మమ్మీ! కనీసం కృతజ్ఞతకూడా లేదు అతనికి. నేను చస్తే మళ్ళీ అతనితో కాపరం చెయ్యను. మమ్మీ నా భవిష్యత్తు ఇక నీ చేతిలో పెడుతున్నాను. ఏం చేసినా సరే!"

"అసలు ఆ శ్రీధర్....ఆ గుమాస్తాగాడ్ని మా బావ అని చెప్పుకోవాలంటేనే నాకు సిగ్గుగా వుంది. మొన్న అయన ఏమన్నారో తెలుసా? మీ అక్కయ్యలో ఏ లోపం లేకపోతే అంత తిండికి లేనివాడికి ఎందుకిస్తారు అని అన్నారు. నాకైతే తల తీసేసినట్టు అయింది" అన్నది అవంతి.

అమూల్య చెల్లెలి ముఖంలోకి చూసింది. అమూల్యకు చెల్లెలు అలా అనడం నచ్చలేదు.

"ఏం? చెప్పలేకపోయావ్? మా బావ నీకంటే వెయ్యిరెట్లు అందంగా వుంటాడని! అందుకే మా అక్కయ్య వరించి పెళ్ళి చేసుకుందని!" కోపంగా అన్నది అమూల్య.

"మీ ఆయనమీద ఈగ వాలనివ్వనిదానివి డైవర్సు చేస్తా[illegible]

"అవంతీ! నువ్వు చిన్నదానివి. అనవసరమయిన విషయాల్లో [illegible] చేసుకోకు" తల్లి కసురుకుంది.

అవంతి కోపంగా అక్కడ్నుంచి వెళ్ళిపోయింది.

"సరే మీ డాడీని ఒప్పించి డైవర్సు నోటీస్ ఇప్పిస్తాను."

"మమ్మీ! ఎంత మంచిదానివి! నిన్ను అర్థం చేసుకోలేకపోయాను. ఇలా వచ్చిన నన్ను ఎత్తిపొడుపు మాటలతో ఎద్దేవ చేస్తావనుకున్నాను."

"పిచ్చిపిల్లా! నేను కన్నతల్లిని! నీకు శత్రువును కాదు! మీ డాడీతో ఇప్పుడే చెప్పెయ్యకు. చిన్నగా నేను చెబుతాను."

"అలాగే మమ్మీ!"

"వెళ్ళి స్నానం చెయ్యి! భోజనం చేద్దువు."

అమూల్య లోపలకు వెళ్ళింది.

అమూల్య స్నానం చేసి భోజనం చేస్తుండగా కృష్ణారావు వచ్చాడు.

"అరే! అమూ ఎప్పుడొచ్చావ్? ఉత్తరం అయినా రాయకుండా వచ్చావేం? శ్రీధర్ కూడా వచ్చాడా?"

"మనల్ని చూడాలనిపించిందట. వెంటనే బయలుదేరి వచ్చేసింది."

"మంచిపని చేశావ్. నాకు రెండు రోజులుగా కలలోకి వస్తున్నావ్ తల్లీ. నేనే ఒకపూట వచ్చి చూసివద్దామనుకున్నాను. ఈసారి వెళ్ళి మూడు నెలలు అయిందికదూ!"

"అవును డాడీ!"

"మీ అత్తగారింట్లో అందరూ కులాసాగా వున్నారా?"

"ఆఁ"

"దసరా దగ్గిరకు వస్తోందిగా? శ్రీధర్‌నుకూడా రమ్మనకపోయావ్. రేపు నేను ఉత్తరం రాస్తాలే పండక్కి రమ్మని" అంటూ కృష్ణారావు డైనింగ్ హాల్లో నుంచి బట్టలు మార్చుకోవడానికి తన గదిలోకి వెళ్ళాడు.

అమూల్య తల్లి ముఖంలోకి చూసింది.

"తర్వాత చిన్నగా నేను చెబుతాలే."

"మమ్మీ డాడీ కోప్పడతారు. వెంటనే వెళ్ళిపొమ్మంటారేమో!"

"నేను చూసుకుంటాలే!"

అమూల్యకు రాత్రంతా నిద్రపట్టలేదు. మనసు పరిపరివిధాల ఆలోచించసాగింది.

తను శ్రీధర్‌ను వివాహం చేసుకొని పొరపాటుచేసింది. నాన్న అన్నట్టు తను ప్రేమ అని భ్రమించింది ప్రేమ కాదు. కేవలం ఆకర్షణ. ఆ ఆకర్షణ తగ్గిందా? లేదు. శ్రీధర్‌ను తను నిజంగానే ప్రేమించింది. అందువల్లనే తను ఆ పల్లెటూర్లో ఇంతకాలం వుండటానికి ప్రయత్నించింది. పరిస్థితులతో రాజీ పడటానికికూడా తను ప్రయత్నం చేసింది.

అందుకు ఫలితం ఏమిటి? శ్రీధర్ తనను కొడ్తాడా? తనను అమ్మా, నాన్నకూడా ఏనాడు ఒక్క దెబ్బ కొట్టలేదు. తన ఇంట్లో తనకేసి చూడటానికి కూడా జంకుతూ ఓ మూల పడివుండేవాడు. అలాంటివాడు తనను కొడ్తాడా? పెళ్లాం అనగానే అంత చులకనా? అమ్మకు నోరు ఎక్కువ. అయినా నాన్న అమ్మమీద చెయ్యి చేసుకోవడం తను చూడలేదు.

అతనికి తన నాన్నకున్న సంస్కారం ఎక్కడ్నుంచి వస్తుంది? తను ఎలా పెరిగింది? ఎలాంటి ఇంట్లో పెరిగింది? అతనికంటే తనే ఎక్కువ చదివింది. అతను బి.ఏ. పాసయాడు. తను ఎం.ఏ. ఒక సంవత్సరం చదివింది. తన విలువ అతనికి తెలియదు. ఎదుటి వ్యక్తి విలువను తెలుసుకోవడానికి కూడా మనిషికి సంస్కారం కావాలి.

విడాకుల నోటీస్ చూసి దిమ్మె ోతాడు. వాళ్ళ అమ్మా నాన్నా నెత్తీ నోరూ బాదుకుంటారు. ఆ తర్వాత తకు తగ్గ బొంతను ఒకదాన్ని కట్టుకుంటాడు. జీవితమంతా తనను తల్చుక టూ కృశిస్తాడు.

విడాకులు ఇచ్చినా తనకేం? త ు తన అంతస్థుకు తగ్గవాళ్ళు పెళ్ళి చేసుకుంటారు. ఆదిత్యతను విప్పుల్లో ద మన్నా దూకుతాడు....

ఛ! ఏమిటి తను ఇలా ఆలోచిస ్తది?

ఆదిత్యను చేసుకోవడమా? శ్రీ ర్‌తో గడిపిన జీవితాన్ని మర్చిపోగలదా?

మర్చిపోవాలి! ఎంత అహం! కంటే, అమ్మా నాన్నే ఎక్కువా? తనను గురించి ఆలోచించవలసిన బాధ్య ు విస్మరిస్తాడా?

అతనికి తగిన శాస్తి చెయ్యాలి!

మళ్ళీ చస్తే అతనితో రాజీపడి క రానికి వెళ్ళదు. ఇదే తన శపథం.

తెలతెలవారుతుండగా నిద్రలోకి జ పోయింది అమూల్య.

## 1(

"అమూల్యా!" కృష్ణారావు గర్జి ాడు.

అమూల్య తృళ్ళిపడి లేచి నిల్చుం .

కృష్ణారావు అమూల్య గదిలోకి వచ్చాడు. కళ్ళు ఎర్రగా నిప్పులు కక్కుతున్నాయి. అతని వెనకే భార్య సర చిన్నబుచ్చుకొని నిల్చుని వున్నది.

"మీ అమ్మ చెప్పేది నిజమేనా?"

అమూల్య తల దించుకున్నది.

"పలకవేం?" గద్దించాడు.

"చిన్నగా అడగండి. ఎందుకలా ుస్తున్నారు?"

"నువ్వు కాసేపు నోరు మూసుకు ావా?"

అమూల్య రెండు చేతులతో ము ం దాచుకొని వెక్కి వెక్కి ఏడవసాగింది.

కృష్ణారావు కోపం నీరు కారిపోయ ంది.

దగ్గరకు వెళ్ళి తల నిమురుతూ "ఉ ుకో! నేను నీకు ముందే చెప్పాను. అయినా వినిపించుకోలేదు" మెత్తగా అనా డు.

"డాడీ" తండ్రి మెడచుట్టూ చే ులువేసి గుండెల్లో తలదాచుకొని వెక్కి వెక్కి ఏడవసాగింది.

కృష్ణారావు కూతుర్ని అనునయిస కూర్చోబెట్టాడు. తను పక్కన కూర్చున్నాడు.

"ఊరుకో తల్లీ. పెళ్ళి చేసుకొనే ుందే అన్నీ ఆలోచించుకోవాలి. నువ్వు శ్రీధర్‌ను ప్రేమించి చేసుకున్నావు. చిన్న చిన్న విషయాలలో పట్టుదలలకు పోకూడదు. శ్రీధర్ చాలా మంచివా ."

"నన్ను కొట్టాడు."

"శ్రీధర్ నిన్ను కొట్టడం అంటే ువ్వు అతన్ని ఎంత రెచ్చగొట్టి వుంటావో నాకు తెలుసు. నేను పిలిపించి ె ప్పుడతాను. నీకు ఆ ఊరు నచ్చకపోతే కొంత కాలం ఇక్కడే వుండు. ఆ ర్వాత అతనికి నేను నచ్చజెప్పి గుంటూర్లో వేరు కాపరం పెట్టిస్తాను."

"బతిమిలాడాల్సిన కర్మం మనకేమి ండీ?"

"మనం ఆడపిల్లను ఇచ్చినవాళ్ళం!"

"ఓ డాడీ! మీరన్నది కరెక్టే! ఆ అం స్థు మనుషులతో నేను జీవితాంతం గడపలేను."

"అమూల్యా!"



"అవును డాడీ!"

"ఏం చేస్తావ్?"

"డైవర్స్‌కు అప్లై చేస్తాను."

కృష్ణారావు పకపక నవ్వాడు.

అమూల్య తండ్రి ముఖంలోకి విస్తుపోయి చూడసాగింది.

"ఇది భారతదేశం. అమెరికా కాదు మొగుడు గురక పెడుతున్నాడనీ, లూజ్ ప్యాంటు వేసుకుంటాడనీ విడాకులు తీసుకోవడానికి!"

"మనకు బలమైన కారణాలు లేవా?" సరళ అన్నది.

"ఏమిటా కారణాలు? ముందు ప్రేమించావనుకున్నాను. అది కేవలం వయసులోని ఉన్మాదం మాత్రమే. సంవత్సరం లోపలే మొగుడంటే బోర్ కొట్టింది. ఆ పల్లెటూర్లో నేను వుండలేను. నా మొగుడు చెల్లెళ్ళకు పెళ్ళి చేస్తే గాని వేరు కాపరం పెట్టడట. ఒకసారి చంపదెబ్బకూడా కొట్టాడు. అంటూ డైవర్స్‌కు అప్లయ్ చేస్తారా?" అన్నాడు కృష్ణారావు.

"మీరు జడ్జి! ఎలా చేస్తే విడాకులు వస్తయ్యో ఆలోచించి మంచి లాయర్ను పెట్టండి. ఏది ఏమైనా అమ్మాయి మళ్ళీ అతని ముఖం చూడనంటున్నది."

"నువ్వు మాట్లాడకు. అమూల్యను వ ్లాడనివ్వు."

"అవును డాడీ! నేను ఆ జీవితాన్ని ంచలేను. నో లైఫ్. ఆ పల్లెటూర్లో, ఆ చాలీ చాలని జీతం...."

"అవన్నీ నేను ముందే చెప్పాను."

"మీరు అనుభవజ్ఞులు. మీకూ నాకూ వున్న భేదం అదేగా డాడీ!"

"డైవర్స్ చేసి ఏం చేస్తావ్?"

"మళ్ళీ పెళ్ళి చేసుకుంటుంది" అన్న సరళ.

అమూల్య మాట్లాడలేదు.

"అవును. అమూల్యను చేసుకొనేవాళ చాలామంది వుంటారు. ఎందుకంటే అమూల్య ఒక జడ్జీ కూతురు. స జంలో ఒక అంతస్థు వున్న కుటుంబంలోని పిల్ల. మామూలు కుటుంబా ఆడపిల్లలు ఇలా చేస్తే వాళ్ళకు పెళ్ళిళ్ళు అవుతయ్యా? అందుకే మన దేశ ో విడాకులు అంత సులభంగా రావు."

"మామూలు వాళ్ళ గురించి మనకెం కు? మన అమూల్యను చేసుకోవడానకి క్యూలో నిల్చుంటారు."

కృష్ణారావు వకపక నవ్వాడు.

"అది నీ భ్రమ! ఎవడో చేసుకోక డు. అది వేరే సంగతి. ఆ తర్వాత దాంపత్య జీవితం మీరు వూహించి ంత సుఖంగా వుండదు. ప్రతి దానికీ ఎత్తిపొడుపులు తప్పవు. అలాకాకుం వుండాలంటే ఎంతో విశాల హృదయుడు దొరకాలి. ఇది ఫారెన్ కాదు భర్తలను మారుస్తూ పోవడానికి."

"ఇన్నిటికీ మీరనేదేమిటి?"

"అమూల్య విడాకుల నోటీసు ఇవ్వ . ఇవ్వడానికి వీల్లేదు" ఖచ్చితంగా వుంది తండ్రి కంఠం.

"డాడీ!"

"ఔను. ఇదే నా నిర్ణయం."

"నా నిర్ణయం కూడా విను! నేను తప్పక విడాకులు తీసుకుంటాను" మొండిగా అన్నది అమూల్య.

"అది జరగదు."

"జరుగుతుంద డాడీ! మీరు ఇంత ఆర్తడాక్స్ అనుకోలేదు. స్త్రీ స్వాతంత్ర్యాన్ని గురించి మీరు యిచ్చే ఉపన్యాసాలన్నీ ఇతరులను మోసం చెయ్యడానికేనా? నీ కూతురి విషయం వచ్చేసరికి కుటుంబం, గౌరవం అన్నీ అడ్డువస్తాయిగదూ?"

"నీకెలా చెప్పాలో అర్థం కావడం లేదు. నువ్వు చెప్పే సిల్లీ కాజెస్‌కు కోర్టు విడాకులు మంజూరు చెయ్యదు. కోర్టులో నువ్వు సిగ్గుపడే ప్రశ్నలు వేస్తారు. పైగా వారం రోజులు కాలేదు నువ్వు భర్త దగ్గరనుంచి వచ్చి. కోపంలో వున్నావు. ఉద్రేక పడకు. నిదానంగా ఆలోచించు. ముందు శ్రీధర్ అంటే నీకు ఇష్టమో కాదో తేల్చుకో. నేను శ్రీధర్‌ను పిలిపించి మాట్లాడుతాను."

"అక్కర్లేదు."

తండ్రి అమూల్య ముఖంలోకి చూశాడు.

"మూర్ఖంగా ప్రవర్తించకు. చిన్నపిల్లలు నిప్పుల్లో చెయ్యి కాల్చుకుంటానని మొండికేస్తే, నాలుగు తన్నయినా వాళ్ళను రక్షించడం పెద్దవాళ్ళ బాధ్యత. పిచ్చి పిచ్చి ఆలోచనలు పెట్టుకోకు."

భార్య వైపు తిరిగి "అసలు నువ్వు తల్లివేనా? నీకు బుద్ధి వుందా? కూతురిచేత భర్తకు విడాకులు ఇప్పిస్తావా? ఎందుకూ? నీ అల్లుడు దుర్మా

*WITH BEST COMPLIMENTS FROM :*

# Hemant Automobiles

CHOKHA BAZAR

AHMEDABAD-380 002 (Gujarat)

★

*Leading Dealers in Gujarat*

***For Automobile Tyers, Tubes and Allied Items***

ర్గుడా? ముండను పెట్టుకొని నీ కూతుర్ని సరిగా చూడటం లేదా? రాచి రంపాన పెడుతున్నాడా! దేనికోసం విడ లు కోరుతున్నావ్? దానికి బుద్ధి చెప్పాల్సిందిపోయి నువ్వే ప్రోత్సహిస్తున్నా ! నీ దురుసుతనానికి నేను ఏనాడో నీకు విడాకులు ఇవ్వాల్సింది. అయినా యివ్వలేను. ఎందుకు? అలా ఇస్తే నీ బతుకు ఏమై వుండేదో ఆలోచి ు!" అంటూ కృష్ణారావు వెళ్ళిపోయాడు.

## 17

"జడ్జీగారికి తెలుసా?"

"తెలియదు."

"మా డాడీ పట్టి హిపొక్రాట్. చె ్పది ఒకటి, చేసేది ఒకటి. విడాకుల నోటీసు తయారు చెయ్యండి. మీరు ా డాడీ గురించి భయపడుతుంటే చెప్పండి. మరో లాయర్ దగ్గిరకు వెళ్తాం" అన్నది అమూల్య.

"నాకేం భయం లేదమ్మా! కా మీ నాన్నగారికి తెలియకుండా ఇలాంటి నోటీసు పంపించడం మంచిది కా మోనని!"

"పర్వాలేదండి, మీ ఫీజు మీ కిస్తా మీ డ్యూటీ మీరు చెయ్యండి" అన్నాడు ఆదిత్య.

లాయర్ విశ్వనాధానికి జడ్జి కృష్ణా వంటే లోలోపల కుళ్ళు. ఇద్దరి మధ్యా వైరుత్వం వున్నది. కృష్ణారావు గ్గిర పడిన రెండు కేసుల్లోనూ తనకు వ్యతిరేకంగా తీర్పు ఇవ్వడం జరిగిం .

"కోర్టులో ఎన్నో రకాల ప్రశ్నల్ని ుదుర్కోవాలి. అవమానకరమైన ప్రశ్నలు కూడా వేస్తారు క్రాస్‌చేసే లా ర్. విడాకులు రావడం అంటే అంత తేలిక కాదు. తీరా నోటీసు ఇచ్చా మీవారు వద్దంటే...." అంటూ లాయరు సరళమ్మ ముఖంలోకి చూశాడు.

"ఆ గొడవలన్నీ నేను చూసుకుం ను. మీరు యిన్నింటికీ నోటీసు సిద్ధం చేశారా లేదా? ఇవ్వాళ అమ్మాయిని సంతకం పెట్టించడానికే తీసుకొచ్చాను."

"మీరు చెప్పిన రెండో రోజే తయ ు చేశాను, చూడమ్మా" అంటూ కాగితాలు అమూల్య చేతికి ఇచ్చాడు.

అమూల్య కాగితాలు చదువుతున్న ముఖకవళికలు నిముష నిముషానికీ మారుతున్నాయి. ఆదిత్యా, తల్లీ ె ముఖంలోకి చూస్తున్నారు. లాయర్ వేరే కేసు చూసుకుంటున్నాడు!

అమూల్య కాగితాలు చదివి మడిచి ల్లమీద పెట్టింది.

"ఏమ్మా ఎలా వున్నది?"

"అదేమిటండీ అలా రాశారు? నా ్త శాడిస్టు కాదు. నన్నెప్పుడూ శారీరకంగా చిత్రహింసలకు గురిచెయ్యలేద పైగా అతను వ్యభిచారి కాదు. నన్ను మోసం చెయ్యలేదు. చాలా మంచి ు. నేనంటే ప్రాణం. బుద్ధిమంతుడు. అన్యాయంగా అన్ని అబద్ధా రాయలేను" ఆవేశంగా అన్నది అమూల్య.

లాయర్ చూస్తున్న కాగితాలు పక న పెట్టాడు.

అమూల్య ముఖంలోకి వింతగా చు ుడు.

"మరి విడాకుల కోసం ఎందుకు చ్చినట్టు? మీ అమ్మగారి పోరు పడలేకనా?"

"కాదు. నా అభిరుచులు వేరు. నే పెరిగిన వాతావరణం వేరు. నా అంతస్థు వేరు. అందుకే నేను ఆ జీవితా అలవాటుపడలేకుండా వున్నాను. ఆ జీవితంతో రాజీ పడలేకుండా వున్నాను. ాలాంటి వాతావరణంలో పెరిగిన న్నిహితులు [illegible] అసలు వుండలేను. ఆయన ఆ వూరు వదలడు. మరీ సాదా జీవితానికి అలవాటుపడ్డ వ్యక్తి...."

లాయర్ విశ్వనాధం గొల్లున నవ్వసాగాడు.

"ఆపు తల్లీ! ఇక ఆపు. ఇది భారతదేశం. నువ్వు చెప్పిన కారణాలకు ఈ దేశంలో విడాకులు యివ్వరు. ఇంకా ఈ దేశ ప్రజలకు కుటుంబ వ్యవస్థ మీద గౌరవం వున్నది. వివాహబంధం పవిత్రంగా భావించబడుతోంది. మరీ దారుణమైన పరిస్థితుల్లో తప్ప ఏ ఆడదీ కోర్టుకు ఎక్కదు! విడాకులు కోరుకోదు."

"నీకు ఇన్నింటికీ విడాకులు కావాలా అక్కర్లేదా?" ఆదిత్య ప్రశ్నించాడు.

"కావాలి."

"అయితే ఆ నోటీసు మీద సంతకం పెట్టక తప్పదు."

"అన్నీ అబద్ధాలా?"

"కోర్టుకు వెళ్ళాక చెప్పాల్సినవన్నీ అబద్ధాలే."

"అవన్నీ నిజమని నిరూపించుకోవడం ఎలా లాయరుగారూ?" అమూల్య తల్లి అడిగింది.

"మీ వారినే డిఫెన్స్‌కు సాక్ష్యంగా వేసుకోండి."

అమూల్య లాయర్ ముఖంలోకి భయంగా చూసింది.

సరళ అయోమయంగా చూసింది.

ఆదిత్య ఆశ్చర్యంగా చూశాడు.

"అవును. ఆయన జడ్జి. పైగా ఆయనంటే అందరికీ గౌరవం. ఆయన అల్లుడు తన కూతుర్ని బాధ పెడుతున్నాడని అంగీకరించి పెళ్ళయిన దగ్గర్నించీ అమూల్య దాదాపు పుట్టింటిలోనే వున్నట్టు చెప్పాలి."

"ఆయన అలా చెబుతారని నాకు నమ్మకం లేదు" అన్నది అమూల్య తల్లి.

"పైగా మా నాన్నకు శ్రీధర్ అంటే చాలా అభిమానం. విడాకులు తీసుకోవడం ఇష్టంలేదు."

"నీకు మీ నాన్న గురించి తెలియదు. తీరా నువ్వు కోర్టుకు ఎక్కితే ఆయన కనీసం పరువుకోసం అయినా కూతుర్ని సమర్థిస్తాడు" అన్నాడు ఆదిత్య!

అమూల్య ఆలోచిస్తూ వుండిపోయింది.

"మీ నాన్న అభ్యుదయ భావాలు గలవాడు. ఇష్టంలేని భర్తతో జీవితమంతా గడపమని కూతుర్ని బలవంత పెడతాడని నేను అనుకోను" అన్నాడు లాయర్.

"మా డాడీ నేను తెలిసీ తెలియని ఆవేశంలో ఈ నిర్ణయానికి వచ్చాను అనుకుంటున్నారు. పైగా నేను శ్రీధర్‌ను ప్రేమించి పెళ్ళిచేసుకున్నాను. నాన్నను ఎదిరించి మరీ చేసుకున్నాను. కొంత సమయం ఇస్తే నాకు ఆవేశం, కోపం తగ్గుతాయనీ, మళ్ళీ ఆయనతో రాజీపడ్తాననీ నమ్మకం. అందుకే ఆయన ఇందుకు వ్యతిరేకంగా వున్నారు."

"మరి ఆలోచించుకోండి!" అన్నాడు లాయర్.

"ఆలోచించేది ఏమీ లేదు. ఆ కాగితాలు ఇలా ఇవ్వండి" అన్నది సరళ.

"లాయర్‌గారూ అన్నీ అబద్ధాలు ఆడితేగాని విడాకులు రావంటారా?" అన్నది అమూల్య.

"కేవలం అబద్ధాలు ఆడగానే సరిపోదు. వాటిని ప్రూవ్ చేసుకోవాలి.

ప్రశ్నల ధైర్యంగా నిలబడాలి. ఒకరకంగా చెప్పాలంటే సిగ్గువిడిచి సమాధానాలు చెప్పాలి."

అమూల్య గాభరాగా చూసింది.

"భయపడవలసిన పనిలేదు. నేను జవాబు ఎలా చెప్పాలో, అంతే నోటీసులో చెప్పిన అబద్ధాలను ఎలా సమర్థించుకోవాలో ముందే ట్రైనింగ్ ఇస్తాను. క్రాస్ ఎగ్జామినేషన్‌లో అడగడానికి అన్న ప్రశ్నలుకూడా వేసి మీచేత సమాధానాలు చెప్పిస్తాను. ప్రశ్నలు మీకు అసహ్యంగాకూడా కనిపించవచ్చు. సెక్సు జీవితం గురించికూడా ఉడికిస్తూ ఎదురుదాడి చేస్తూ ప్రశ్నలు రావచ్చు. వీటన్నింటికీ సిద్ధం అయితే ఇక్కడ సంతకం పెట్టు" అంటూ కాగితాలను ముందు పెట్టాడు విశ్వనాథం.

అమూల్య సందేహిస్తూ కూర్చుంది.

"ఇంతవరకూ వచ్చాక సందేహం దేనికి? పెట్టు సంతకం!" అన్నది తల్లి.

అమూల్య అయిష్టంగానే సంతకం పెట్టిం

## 18

కోర్టు జనంతో కిటకిటలాడుతోంది.

కృష్ణారావు బోనులో నిల్చుని వున్నాడు.

లాయర్ విశ్వనాథం వాదిస్తున్నాడు.

బోనులో నిల్చున్న కృష్ణారావుగార్ని కుతూహలంగా చూస్తున్నాడు జడ్జి. లాయర్స్ చాలామంది సర్దాగా వినడానికి వచ్చి కూర్చున్నారు.

"దేవుని ఎదుట"

"మనస్సాక్షిగా"

"అంతా నిజమే చెబుతాను."

"అంతా నిజమే చెబుతాను."

"అబద్ధం చెప్పను."

"అబద్ధం చెప్పను."

"మీ అల్లుణ్ణి గురించి మీ అభిప్రాయం ఏమిటి?"

ఎదురుగా కూర్చుని వున్న శ్రీధర్‌కేసి ఓ క్షణం చూశాడు కృష్ణారావు. శ్రీధర్ ఖిన్నుడై తల వంచుకొని కూర్చుని వున్నాడు.

"నా అల్లుడు చాలా బుద్ధిమంతుడు!"

జడ్జి చివ్వున తలెత్తి చూశాడు.

శ్రీధర్ ఆశ్చర్యంగా చూశాడు.

అమూల్య తల వంచుకుంది.

"అబద్ధం: మీ అల్లుడు మీ కూతుర్ని నానా హింసలూ పెడుతున్నాడు. అతను శాడిస్టు. పెళ్ళి అయినప్పటినుంచీ మీ అమ్మాయి మీ ఇంట్లోనే వున్నది. మీరు బలవంతంగా మీ అమ్మాయిని ఇతనికి ఇచ్చి చేశారు."

"నా అల్లుడు చాలా మంచివాడు. మా అమ్మాయి అతన్ని ప్రేమించి పెళ్ళి చేసుకున్నది. వాళ్ళు బీదవాళ్ళు. నేను ముందు అంగీకరించలేదు. మా అమ్మాయి మొండి పట్టుదలవల్లనే ఈ పెళ్ళి జరిగింది. నా అల్లుడు శాడిస్టు కాడు. నా భార్యకు వాళ్ళంటే చిన్నచూపు. నా కూతురు పెరిగిన వాతావరణం వేరు. ఆ పల్లెటూర్లో ఉండలేక సగం రోజులు మా ఇంట్లోనే వుండేది. ఆరు నెలల క్రితం అత్తవారింటికి వెళ్ళింది. నాలుగు నెలలు వున్నది. రెండునెలలే అయింది ఇక్కడకు వచ్చి. భర్త తనను హింసిస్తాడని ఎన్నడూ నాకు చెప్ప లేదు."

కృష్ణారావు ఇలాంటి సమాధానాలు ఇస్తాడని ఎవరూ ఊహించలేదు.

*With best compliments from :*

**MITTAL TYRES**

RELIEF ROAD

AHMEDABAD (Gujarat)

★

*Well-Known Dealers of*

***Automobile, Tractor & A.D.V. Tyres, Tubes & Accessories***

అమూల్య తల్లి, లాయర్ శ్రైన్ చె ్ప విధంగా అల్లుడు తన కూతుర్ని ఎన్నిరకాలగా చిత్రహింసకు గురిచేశా వర్ణించింది.

శ్రీధర్ లాయర్ని పెట్టుకోలేదు. అందు క్రాస్ జరగలేదు.

అమూల్యకూడా లాయర్ చెప్పిన పా ను చిలకలా వర్ణించింది. అమూల్య చెబుతున్నంత సేపూ శ్రీధర్ తల దిం ానే కూర్చున్నాడు.

"చూడటానికి అందంగానే వున్నాడు. ద్రుడు! అంత దారుణంగా ఎలా ప్రవర్తిస్తాడో!" కోర్టులో అందరూ శ్రీధర్ తిడుతూ, అమూల్యమీద జాలి చూపించసాగారు.

శ్రీధర్ బోన్‌లోకి వచ్చాడు. జనంలో క లం బయలుదేరింది.

"ఆర్డర్! ఆర్డర్!"

"నువ్వు లాయర్ని పెట్టుకోలేదు ఎందుచే " అని జడ్జి అడిగాడు.

"అక్కర్లేదనుకున్నాను."

"మై లార్డ్!" లేచాడు లాయర్ విశ్వనాధ

"యస్! ప్రొసీడ్!"

"మిస్టర్ శ్రీధర్! జస్టిస్ కృష్ణారావుగా నువ్వంటే అభిమానం! అవునా?"

"అవును!"

"నువ్వు ఆయన చిన్ననాటి స్నేహితుడి కుకువి! అవునా!"

"అవును!"

"మిలార్డ్! విన్నారుగదా కృష్ణారావుకు ధర్ అంటే ఎందుకు అభిమానమో! మిస్టర్ శ్రీధర్! కృష్ణారావుగారు కూతుర్ని ఆమె ఇష్టానికి వ్యతిరేకంగా మీకు ఇచ్చి పెళ్ళిచేశారు!"

శ్రీధర్ బెంచీమీద కూర్చుని వున్న అమూ ్యకేసి చూశాడు. అమూల్య ఆదుర్దాగా చూస్తోంది.

"చెప్పు!"

"అవును"

"మీరు శాడిస్టు! భార్యను చిత్రహింసలకు ురిచేశారు."

"అవును నేను శాడిస్టునే! నాకు ఒకరు ధపడుతుంటే ఆనందంగా వుంటుంది. నా భార్యను తొడపాశం పెట్టి ఆవిడ లబలబలాడుతుంటే ఆనందించేవాణ్ని. సిగరెట్టుతో కాల్చేవాణ్ని. ఆవిడ అ బాధపడుతూ వుంటేగాని నాకు ఆనందంగా కన్పించేది కాదు."

"దుర్మార్గుడు!"

"భయంకరం!"

"పాపం! పిల్ల ఎన్ని బాధలు పడిందో!"

"సైకో!"

కృష్ణారావు వెర్రివాడిలా శ్రీధర్ ముఖంలో చూస్తూ వుండిపోయాడు.

శ్రీధర్ సమాధానాలకు లాయర్ విశ్వాని ూడా ఆశ్చర్యం కలుగుతోంది. కాని తన మనసులోని భావాలను బయట పడకుండా జాగ్రత్తపడుతున్నాడు.

"మిలార్డ్! విన్నారుగా! ఊ! శ్రీధర్ ప్రొసీడ్ ఇంకా ఏమేమి చేశావ్?"

శ్రీధర్ ఓ క్షణం మౌనంగా వుండిపోయా .

"చెప్పు! నీలో సెక్సు పర్వర్షన్ వున్నది. చాలా జుగుప్సాకరంగా ప్రవర్తించేవాడివి! అవి కూడా చెప్పాలా?"

"అక్కర్లేదు. అంగీకరిస్తున్నాను. మృగం ా ప్రవర్తించాను. అది నా స్వభావం. అలా చేస్తేగాని నాకు సంతృప్తి గదు. శోభనం రోజునే చాలా ఘోరంగా ప్రవర్తించాను. ఐనా నా భార్య ద్దిరోజులు భరించింది. రెండుసార్లు మాత్రమే, అదీ వివాహమయిన కొత్త మా యింటికి వచ్చింది. రెండు రోజులకంటే ఎక్కువ వుండలేదు. ఆ త ్వత పుట్టింటిలోనే వుండిపోయింది. నేను తీసుకెళ్ళడానికి ప్రయత్నించాను. కాని రాలేదు. కారణం నన్ను చూస్తేనే భయంకర పిశాచిని చూసినట్టు పిచ్చిగా అరుస్తూ పడిపోయేది. ఆమె చెప్పినదంతా అంగీకరిస్తున్నాను. డైవర్స్‌కు ఒప్పుకుంటున్నాను" అని ఓ క్షణం ఆగి లాయర్‌తో "ఇక చాలా?" అన్నాడు.

"దట్ ఈజ్ ఆల్ మిలార్డ్" లాయర్ విశ్వనాధం వెళ్ళి కూర్చున్నాడు.

అతని నుదురు మీదగా చెమటబొట్లు కారుతున్నాయి. అపరాధం చేసినట్టు కూర్చున్నాడు. ఎన్నో కేసులు వాదించాడు. ఎందరిచేతనో అబద్ధాలు ఆడించాడు. కేసు గెలిచినప్పుడల్లా విజయగర్వంతో కోర్టు వరండాలో ఠీమాగా నడుచుకుంటూ వెళ్ళేవాడు. ఈ కేసు గెలుస్తాడు. కాని....ఎందుకో బాధగా వుంది. అతనికి దిగులుగా వున్నది.

జడ్జిగారు లోపలకు వెళ్ళారు.

మళ్ళీ 2-15 కు కోర్టు ప్రారంభం అవుతుంది. జడ్జిమెంటు వినిపిస్తారు.

శ్రీధర్ బయటికి ఎప్పుడు వెళ్ళిపోయాడో ఎవరూ చూడలేదు.

విశ్వనాధం కృష్ణారావు పక్కగా కూర్చుని "క్షమించండి" అన్నాడు.

"ఎందుకూ? నీ వృత్తి నువ్వు చేస్తున్నావ్!" అంటూ బయటికి వచ్చి కార్లో కూర్చున్నాడు.

అమూల్యా, సరళ కూడా కార్లో కూర్చున్నారు.

సరళ సంతోషంగా వున్నది.

అమూల్య మౌనంగా వున్నది.

"రెండు గంటలకు వస్తాను" అంటూ ఆదిత్యా అతని స్నేహితులూ అమూల్య దగ్గిర సెలవు తీసుకొని తమ కారులో వెళ్ళిపోయారు.

కారు ఇంటిముందు ఆగింది.

అందరూ మౌనంగా వున్నారు. డైనింగ్ టేబుల్ ముందుకూడా మౌనంగా కూర్చున్నారు. సరళ వడ్డిస్తున్నది. కృష్ణారావు తిన్నాననిపించి లేచాడు. అమూల్య అన్నం కెలుకుతూ ఆలోచిస్తూ ఉన్నది.

"తిను! ఇంకా దిగులెందుకు. మనం గెలుస్తాం."

అమూల్య తల పైకెత్తి అదోలా నవ్వింది.

ఆ నవ్వు అన్నం కలుపుకుంటున్న తల్లి చూడలేదు.

అమూల్య చెయ్యి కడుక్కొని లేచింది.

"అదేమిటే అన్నం తినలేదు?"

"తిన బుద్ధి కావడంలేదు!"

"ఎందుకు ఇంకా దిగులుగా వున్నావ్?"

"మనం ఓడిపోయాం! అందుకే?"

"అదేమిటి? ఇంకా జడ్జిమెంటు ఇవ్వనిదే! పిచ్చివాడు అన్నీ ఒప్పుకున్నాడు. ఏం చేస్తాడు పాపం? లాయర్ను పెట్టుకొనే తాహతుకూడా లేదు."

అమూల్య అక్కడినుంచి వెళ్ళిపోయింది.

రెండు గంటలకు అందరూ కోర్టుకు చేరారు.

అప్పటికే శ్రీధర్ వెనక బెంచీమీద కూర్చుని ఉన్నాడు.

అమూల్య అతని ముఖంలోకి చూసింది. క్షణకాలం ఇద్దరిచూపులూ కలుసుకున్నాయ్!

శ్రీధర్ పలకరింపుగా నవ్వాడు.

అమూల్య తల తిప్పుకుంది.

ఆదిత్య వచ్చి అమూల్య పక్కన కూర్చున్నాడు.

"అమూ! నేను అదృష్టవంతుణ్ని!"

"ఏం? ఎందుకు?"

"డైవర్సు వస్తుంది! మనం త్వరలోనే భార్యాభర్తలం అవుతాం. మమ్మీ డాడీ ఒప్పుకోరు. అయినా నేను నిన్నే చేసుకుంటాను."

"ఉష్! జడ్జిగారు వస్తున్నారు."

"సై లెన్స్!"

జడ్జీకేసి అందరి కళ్ళూ కుతూహలంగా చు ్తున్నాయి.

న్యాయమూర్తి జడ్జిమెంటు చదవసాగాడు. ్రధర్ స్వయంగా అఫెడె విట్‌లోని ఆరోపణలన్నింటినీ ఒప్పుకున్నాడు కనక ిందూ మారేజ్ యాక్టు లోని పదమూడవ సెక్షన్ క్రింద విడాకులకు డిక్రీ ఇచ్చినట్టు తీర్పు ఇవ్వడం అయింది.

ఆదిత్య అమూల్యకు ఆనందంగా "కంగ్రా లేషన్స్" అంటూ చెయ్యి అందించాడు.

అమూల్య కళ్ళకు ఎవరూ కన్పించడంలేదు

అంతమందిలో బయటికి వెళ్తున్న శ్రీధర్ ాత్రమే కన్పిస్తున్నాడు.

"శ్రీధర్!" అంటూ అమూల్య జనాన్ని నె కుంటూ బయటికి పరుగు తీసింది.

శ్రీధర్ వరండాలో ఓ క్షణం ఆగి ముందుక ుడుగు వెయ్యబోయాడు. అప్పటికే పరుగు పరుగున వచ్చి శ్రీధర్‌ను రెండ చేతులతో చుట్టివేసింది.

బావురుమని ఏడవసాగింది.

అందరూ వింతగా చూస్తూ ఉండిపోయారు

కృష్ణారావు చిరునవ్వు నవ్వాడు.

సరళ "అమూల్యా! ఏమిటిది? పిచ్చిదానిల ఇప్పుడు అతను నీ భర్త కాడు. పద ఇంటికి" అన్నది.

"వెళ్ళు అమూ!" అన్నాడు శ్రీధర్ అమూ ్యను తన నుంచి దూరంగా జరుపుతూ.

"నో! నో! నువ్వే నా భర్తవు!"

"అమూల్యా! ఆవేశపడకు. వెళ్ళు!" అన్నా శ్రీధర్.

"ఆవేశం కాదు. నాకోసం నిన్ను నీవు ఇ మందిలో ఎంత హీనంగా చిత్రించుకున్నావ్? నన్ను అడగరాని ప్రశ్నలు ుగుతారనేగా లాయర్ను కూడా పెట్టుకోలేదు. డాడీ! నువ్వు చెప్పు! డాడీ, శ్రీధర్ … చెప్పు!" పిచ్చిదానిలా మాట్లాడసాగింది.

"ఇంటికి వెళ్దాం పదండి! చాలు సంబడం! అందరూ మనల్నే చూస్తున్నారు" సరళ విసుక్కుంది.

"డాడీ! నన్నేం చెయ్యమంటావ్? నేను ఇంటికి రాను. శ్రీధర్‌తో వెళ్ళిపోతాను."

"పదండి! ముందు ఇంటికి వెళ్దాం!" అన్నాడు కృష్ణారావు.

"మీరు వెళ్ళండి డాడీ! మేము, గుడికి వెళ్ళి వస్తాం!"

"గుళ్ళో పెళ్ళి చేసుకుంటారా?" ఆదిత్య వ్యంగ్యంగా అన్నాడు.

వెనక్కి తిరిగి చూసింది. "అవును!" అన్నది.

"తథాస్తు. నేనూ వస్తాను. పదండి" అన్నాడు కృష్ణారావు.

"డాడీ మీకు భగవంతుడిమీద నమ్మకం లేదుగా?"

"మీకు ఉందికదా! పదండి! సరళా నువ్వూ వస్తావా?"

"నేను రాను!"

"నీకు కూతురి పెళ్ళి చూసే అదృష్టం లేదు. పాపం!" అంటూ నవ్వుతూ ముందుకు వెళ్ళాడు.

అమూల్యా, శ్రీధర్ వెళ్ళి కార్లో కూర్చున్నారు.

సరళ చూస్తూ పిచ్చిదానిలా నిలబడిపోయింది.

లాయర్ విశ్వనాథం అలా వెళ్తున్న వాళ్ళను చూస్తూ చేతులు ఎత్తి ఆశీర్వదించాడు.

"అమూల్యకు పిచ్చెక్కింది" అన్నాడు ఆదిత్య.

"ఆ పిచ్చిదాన్ని చేసుకుందామనుకున్నావ్ గదూ! పద!" అన్నాడు అతని స్నేహితుడు.

సరళ గిర్రున తిరిగి చూసింది.

ఆదిత్యా, అతని స్నేహితులూ పక పక నవ్వుతున్నారు. □

*With best compliments from*

# Sree Laxmi Motors Pvt. Limited

ANAND (Gujarat)

*AUTHORISED DEALERS OF*

**TATA DIESEL VEHICLES**

SURAT-BARDOLI, UMARWADA (Dist.: Surat)

Phone: 26426, 26920 Grams: LAXMIMOTOR